జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php








సంపుటి 15 సంచిక 155 విశాఖపట్నం | మంగళవారం 07 ఫిబ్రవరి 2023 | 8 పేజీలు | వెల : 5.00


# సుప్రీంకోర్టుకు రాజధాని ఇష్యూ..

## సమాధానం చెప్పాలని ప్రభుత్వానికి ఆదేశం..

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ లో రాజధాని ఇష్యూ.. రోజుకో మలుపు తిరుగుతోంది. మూడు రాజధానులు ఏర్పాటు చేసి తీరతామని అధికార పార్టీ చెబుతుంటే.. అమరావతిని రాజధానిగా ఒప్పుకుని ఇప్పుడు మాట మార్చడమేంటని ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నాయి. ఈ విషయం రాష్ట్రంలోనే కాకుండా దేశ రాజకీయాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. చివరకు దేశ సర్వోన్నత న్యాయస్థానం వద్దకు చేరింది. ఏపీ రాజధాని అమరావతిపై దాఖలైన పిటిషన్ల విచారణ అంశం సుప్రీంకోర్టులో ప్రస్తావనకు వచ్చింది. వీటిని త్వరగా విచారించాలని జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ నాగరత్న ధర్మాసనం వద్ద రాష్ట్ర ప్రభుత్వ



తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి ప్రస్తావించారు. వీటిపై అమరావతి ప్రాంత రైతులు, ఇతర ప్రతివాదుల తరఫు న్యాయవాదులు స్పందించారు. ఈ కేసులో తమకు న్యాయస్థానం ఇచ్చిన నోటీసులు జనవరి 27న అందాయని తెలిపారు.ఇరుపక్షాలు ప్రస్తావించిన అంశాలపై చర్చించిన అనంతరం.. ఈ కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 23కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ నాగరత్న ధర్మాసనం స్పష్టం చేసింది.. నాడు కేసు విచారణను జనవరి 31కి వాయిదా వేశారు. కానీ ఆరోజు విచారణకు రాలేదు. అప్పటివరకు ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ప్రభుత్వం కూడా సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసింది. కాగా.. గతంలో ఆంధ్రప్రదేశ్ రాజధానిని ఉద్దేశించి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో సంచలనంగా మారాయి.

త్వరలోనే విశాఖపట్నం ఏపీ రాజధానిగా మారబోతోంది. నేను కూడా అక్కడికే షిఫ్ట్ అవుతున్నాను. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. వరసగా మూడు సంవత్సరాలుగా ఈజ్ ఆఫ్ దూయింగ్ నంబర్ వన్‌గా నిలిచాం. ఇప్పటికే 6 పోర్టులు రాష్ట్రంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. పరిశ్రమలకు అనుమతుల విషయంలో సింగిల్ డెస్క్ విధానం అమల్లో ఉందని, 21 రోజుల్లో అనుమతులు ఇస్తున్నాం. విశాఖపట్నం రాజధాని కాబోతుంది.

**– వైఎస్.జగన్మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి**

పార్టీతోనే ఉన్నారని, తప్పకుండా వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారం చేపడుతుందని తెలిపారు.



## పార్లమెంట్ ఉభయసభలు నేటికి వాయిదా

న్యూఢిల్లీ: అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో అవినీతి, అక్రమాలపై చర్చ జరుపాలంటూ ప్రతిపక్షాలు చేపట్టిన ఆందోళనలతో పార్లమెంట్ ఉభయసభలు దద్దరిల్లాయి. అదానీ గ్రూప్‌లో అవకతవకలను వెలికితీయడానికి జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు. కానీ, లోక్‌సభలో స్పీకర్‌గానీ, రాజ్యసభలో చైర్మన్‌గానీ వారి డిమాండ్స్‌ను అంగీకరించలేదు.దాంతో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. లోక్‌సభలో స్పీకర్ పోడియంలోకి, రాజ్యసభలో వెల్‌లోకి దూసుకెళ్లి ఎంపీలు ఆందోళనకు దిగారు. ఇలా పోడియంలోకి దూసుకొచ్చి ఆందోళన చేయడం భారతీయ సాంప్రదాయం కాదని స్పీకర్ ఓంబిర్లా వారించినా సభ్యులు వినిపించుకోలేదు. అటు రాజ్యసభ కూడా విపక్ష సభ్యుల నినాదాలదో మార్మోగింది. ఈ క్రమంలో పార్లమెంటు ఉభయసభలు మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదాపడ్డాయి. వాయిదా అనంతరం సభలు ప్రారంభమైనప్పటికీ సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. లోక్‌సభలో, రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీల నినాదాల జోరు కొనసాగింది. రాజ్యసభలో ఎవరి స్థానాల్లోకి వాళ్లు వెళ్లాలంటూ చైర్మన్ ధనకడ్ చేసిన విజ్ఞప్తిని ఎవరూ లెక్కచేయలేదు. దాంతో ఉభయసభలు నేటికి వాయిదాపడ్డాయి.

## ఢిల్లీ మేయర్ ఎన్నిక మళ్లీ వాయిదా..



న్యూఢిల్లీ: ఢిల్లీలో మేయర్ ఎన్నిక మూడోసారి కూడా వాయిదా పడింది. మేయర్‌ను ఎన్నుకునేందుకు ఇవాళ మూడోసారి ఢిల్లీ మున్సిపల్ కౌన్సిలర్లు సమావేశం అయ్యారు. అయితే ఓటింగ్ హక్కుల అంశంలో లెఫ్టినెంట్ గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆందోళన చేపట్టింది. దీంతో మేయర్ ఎన్నికను మరోసారి వాయిదా వేశారు. ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో 15 ఏళ్ల తర్వాత బీజేపీ తన ఆధిపత్యాన్ని కోల్పోయిన విషయం తెలిసిందే.నామినేట్ అయిన 10 మంది కౌన్సిలర్లు కూడా ఓటింగ్‌లో పాల్గొనేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆదేశించారు. ఆ నిర్ణయాన్ని ఆమ్ ఆద్మీ వ్యతిరేకిస్తున్నది. దీంతో మేయర్ ఎన్నిక సమయంలో ఆమ్ ఆద్మీ, బీజేపీ మధ్య తీవ్ర వాగ్వాదం జరుగుతోంది. ఈ కారణంగా రెండు సార్లు మేయర్ ఎన్నిక వాయిదా పడింది. ఇవాళ కూడా అదే తరహా సీన్ రిపీటైంది. డీఎంసీ చట్టాన్ని సక్సేనా అతిక్రమించినట్లు ఆప్ ఆరోపిస్తున్నది.250 వార్డులు ఉన్న ఢిల్లీలో.. 134 సీట్లు ఆప్ గెలవగా.. 104 సీట్లను బీజేపీ సొంతం చేసుకున్నది. ఢిల్లీలోని బీజేపీకి చెందిన ఏడు లోక్‌సభ ఎంపీలు, ఆప్‌కు చెందిన ముగ్గురు రాజ్యసభ ఎంపీలు, 14 మంది ఎమ్మెల్యేలు కూడా ఓటింగ్‌లో పాల్గొనేందుకు అవకాశం ఉంది. జనవరి ఆరో తేదీన జరిగిన మేయర్ ఎన్నిక తొలి సమావేశంలో బీజేపీ, ఆప్ నేతలు కొట్టుకున్న విషయం తెలిసిందే.

## ప్రమాణ స్వీకారం చేసిన సుప్రీంకోర్టు నూతన న్యాయమూర్తులు

సుప్రీంకోర్టు నూతన న్యాయమూర్తులుగా కొలీజియం సిఫారసు చేసిన ఐదుగురి జడ్జిలు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మణిపూర్ హైకోర్టు చీఫ్ జస్టిస్ పీవీ సంజయ్ కుమార్, రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పంకజ్ మిత్తల్, పాట్నా హైకోర్టు సీజే జస్టిస్ సంజయ్ కరోల్, పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎహసానుద్దీన్ అమానుల్లా, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మనోజ్ మిశ్రాకు సుప్రీం జడ్జీలుగా పదోన్నతి లభించిన విషయం తెలిసిందే.ఈ ఐదుగురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం గత ఏడాది డిసెంబర్ 13న సిఫారసు చేయగా.. కేంద్రం దాదాపు రెండు నెలలకు ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో తాజాగా వీరు ఐదుగురు సుప్రీంకోర్టు నూతన న్యాయమూర్తులుగా ప్రమాణం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ కొత్త జడ్జిలతో ప్రమాణం చేయించారు. దీంతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 32కి చేరింది.

## భారీ భూకంపం

**మృతుల సంఖ్య పదివేలకు చేరే అవకాశం .. యుఎస్ జియోలాజికల్ సర్వే**



ఇస్తాంబుల్ : టర్కీ, సిరియాలను సోమవారం భారీ భూకంపం కుదిపేసింది. దక్షిణ టర్కీలో 7.8 తీవ్రతతో అత్యంత శక్తివంతమైన భూకంపం నమోదు అయిన సంగతి తెలిసిందే. భూకంపం ధాటికి టర్కీ, సిరియా దేశాల్లో సుమారు 600 మందికి పైగా మరణించినట్లు తెలుస్తోంది. అయితే ఈ భూకంపం వల్ల మరణాల సంఖ్య దాదాపు పది వేలకు చేరే అవకాశం ఉన్నట్లు అమెరికాకు చెందిన జియోలాజికల్ సర్వే (యుఎస్‌జిఎస్) అంచనా వేసింది.భూకంపం వల్ల మరణాల సంఖ్య 47 శాతం వరకు వెయ్యి నుండి పది వేల మధ్య ఉండే అవకాశం ఉన్నట్లు యుఎస్‌జిఎస్ పేర్కొంది. ఇక 27 శాతం వరకు మరణాల సంఖ్య వంద నుండి వెయ్యి మధ్య ఉండే అవకాశం ఉన్నట్లు యుఎస్‌జిఎస్ తెలిపింది. మరణాల సంఖ్య 20 శాతం వరకు పది వేల నుంచి లక్ష మధ్య ఉండే అవకాశం వున్నట్లు జియోలాజికల్ సర్వే వెల్లడించింది.

# ఆశా మాలవ్యకు జగన్ రూ.10 లక్షల నగదు ప్రోత్సాహకం



అమరావతి : యువ పర్వతారోహకురాలు ఆశా మాలవ్య తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఏపీ సీఎం జగన్‌ను సోమవారం కలిశారు. మహిళా భద్రత, మహిళా సాధికారత అంశాలను విస్తతంగా సమాజంలోకి తీసుకెళ్ళేందుకు దేశవ్యాప్తంగా ఒంటరిగా సైకిల్‌యాత్ర చేస్తోంది. ఆమె ఇప్పటిదాకా 8 రాష్ట్రాల్లో పర్యటించింది. 8 వేల కిలోమీటర్లకు పైగా యాత్ర సాగించింది. ఆమె ఆశయాలను తెలుసుకున్న సీఎం జగన్ మనస్ఫూర్తిగా అభినందించారు. అంతేకాదు, అప్పటికప్పుడు రూ. 10 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించారు.సీఎం కలిసిన అనంతరం ఆశా మాలవ్య మీడియాతో మాట్లాడుతూ, స్కూల్స్, కాలేజీల్లో అమ్మాయిల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన వైఎస్ జగన్‌లాంటి ముఖ్యమంత్రి దేశానికే ఆదర్శమన్నారు. "ప్రస్తుతం నేను 25వేల కిలోమీటర్ల సంపూర్ణ భారత యాత్ర చేస్తున్నాను. నవంబర్ 1న భోపాల్‌లో నా సైకిల్ యాత్ర ప్రారంభించి నేడు విజయవాడ చేరుకున్నాను. మొత్తం 28రాష్ట్రాల్లో నా యాత్ర నిర్వహించాలనేది టార్గెట్ ఇప్పటికే 7రాష్ట్రాల్లో నా సైకిల్ యాత్ర పూర్తయింది" అని ఆమె పేర్కొన్నారు.

# అదానీ గ్రూప్ వెనుక ఎవరున్నారో నిగ్గుతేల్చాలి : రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : మోసం, షేర్లకు సంబంధించి అవకతవకలకు పాల్పడిందనే ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్‌పై సమగ్ర చర్చ జరగాలని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సోమవారం డిమాండ్ చేశారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రెండేండ్లుగా తాను ఈ అంశాన్ని లేవనెత్తుతున్నానని చెప్పారు. కోట్ల రూపాయల అవినీతితో పాటు దేశ మౌలిక సదుపాయాల వ్యవస్థను ఓ వ్యక్తి హైజాక్ చేశారని రాహుల్ ఆరోపించారు.అదానీ గ్రూప్ వెనుక ఉన్న శక్తులెవరో మనం నిగ్గుతేల్చాలని, కేంద్ర ప్రభుత్వం భయపడుతోందని..ఈ అంశంపై చర్చకు వెనుకాడుతోందని దుయ్యబట్టారు. అదానీపై ఎలాంటి చర్చలు జరగకుండా ప్రధాని మోదీ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణ జరిపించాలని విపక్షాలు నిరసనలకు దిగడంతో సోమవారం లోక్‌సభ వాయిదా పడింది. సభ తొలుత ప్రారంభం కాగానే, కాంగ్రెస్ సహా విపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి అదానీ సర్కార్ షేమ్..షేమ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. అదానీ గ్రూప్ షేర్ల పతనం, కార్పొరేట్ దిగ్గజం వ్యాపార పద్ధతులపై విచారణ జరిపించాలని సభ్యులు డిమాండ్ చేశారు. అదానీ గ్రూప్ అక్రమాలపై హిండెన్‌బర్గ్ రీసెర్చి నివేదికతో గ్రూపు కంపెనీల షేర్లు గత కొన్ని సెషన్స్‌లో భారీ నష్టాలను మూటగట్టుకున్న సంగతి తెలిసిందే. వరుస పతనాలతో అదానీ గ్రూపు కంపెనీలు ఏకంగా రూ. 8.5 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌ను కోల్పోయాయి.




## మాజీ ఎంపీ తోట గోపాలకృష్ణ సతీమణి అచ్యుతమణి అస్తమం

**జ్యోతుల నెహ్రూ, నిమ్మకాయల చిన్నరాజప్ప, ప్రముఖుల నివాళి**



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా కిర్లంపూడి ఫిబ్రవరి 6: కాకినాడ మాజీ పార్లమెంట్ సభ్యులు పెద్దాపురం మాజీ శాసనసభ్యులు దివంగత తోట గోపాలకృష్ణ గారి సతీమణి పెద్దాపురం నియోజకవర్గం యువ నాయకులు తోట సుబ్బారావునాయుడు తల్లి అచ్యుతామణి సోమవారం మధ్యాహ్నం అనారోగ్యంతో పరమాపదించారు. వారి పార్థివదేహాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, తదితర ప్రముఖులు ఆమె పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం తోట సుబ్బారావు నాయుడుని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## అల్లాడి శాంతయ్య కు ఘన నివాళులు అర్పించిన గోగులమూడి రాజు



నూజివీడు, ప్రజాపాలన ప్రతినిధి: ఆకిరిపల్లి మండలం కృష్ణ వరం గ్రామానికి చెందిన, ప్రముఖ అంబేద్కర్ వాది అల్లాడి కిషోర్ బాబు తండ్రి అల్లాడి శాంతయ్య ఇటీవల మరణించగా వారి చిత్రపటం దగ్గర నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పివి రావు మాల మహానాడు ఉమ్మడి కృష్ణ జిల్లా అధ్యక్షులు గోగులమూడి రాజు, సంఘం నాయకులు వర్రె చిట్టిబాబు, సరిహద్దు ఆంతోని, మారుమూడి రాంబాబు, ప్రవీణ్ తదితరులు.

## బాపట్ల ఎఫ్ సి ఐ గూడెంలో అవినీతి



బాపట్ల జిల్లా ప్రజాపాలన ఫిబ్రవరి 6: ప్రతి బస్తాలొ 50 కేజీలు ఉండవలసిన బియ్యం 43 కేజీల 690 గ్రాములు ఉండడం డీలర్లకు అయోమయం అయిపోతున్నారు. ఎఫ్ సి ఐ గూడెంలో చీకుతూ బస్తాలో ఉన్న బియ్యాన్ని వేరే గోత్రంలో తీసి అమ్ముకుంటున్న ప్రతి ఒక్క డీలర్ 50 బస్తాలకు 45 బస్తాలు వస్తున్నాయని ఆవేదం వ్యక్తపరుస్తున్నారు. ఇంత అవినీతిని పట్టించుకోని అధికారులు యంత్రాంగం.

## తలశిల రఘురాం సతీమణి తలశిల స్వర్ణ కుమారి కన్నుమూత



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కి అత్యంత ఆప్తులు, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర పాదయాత్రకు దశ, దిశ అన్ని తానై, పాదయాత్ర విజయవంతం చేయటంలో తన వంతు కృషి చేసిన కార్యశీలి, సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ,రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎం ఎల్ సి తలశిల రఘురాం గారి సతీమణి తలశిల స్వర్ణ కుమారి గారి అకాల మరణం బాధాకరం, ఈరోజు గొల్లపల్లిలో వారు స్వగృహమునందు శ్రీమతి స్వర్ణ కుమారి గారికి ఘన నివాళులు అర్పిస్తూ,రఘురాం కి వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు.

## బహుజనులకు రాజ్యాధికారం కావాలి



నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి: బహుజనులకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా బహుజన రాజ్యాధికార చైతన్య యాత్ర కొనసాగిస్తున్నట్లు నూజివీడు నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షులు డాక్టర్ చలిగంటి వెంకటేష్ అన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశానుసారం బహుజన రాజ్యాధికార చైతన్య యాత్రలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అనాదిగా అన్ని రాజకీయ పార్టీలు బహుజనులను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకొని, మోసగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 50% పైగా బహుజనుల ఓట్లు ఉన్నట్లు తెలిపారు. “నోట్ల రాజ్యాన్ని కూలుద్దాం, ఓట్ల రాజ్యాన్ని నిర్మిద్దాం” అనే నినాదంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఓటు వేసే విధానం, ఓటు విలువ పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. నోటుకి... నాటుకి ప్రజలను ప్రలోభాలకు గురి చేసన్తా రాజకీయ పార్టీ నేతలు ఓట్లను దండుకుంటున్నారని, ఇలాంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు ఈ యాత్రలు కొనసాగిస్తున్నామని వివరించారు. నియోజకవర్గంలోని జటిలమైన సమస్యలు, ఎప్పటికీ సమస్యలుగానే మిగిలిపోతున్నాయని వాటి పరిష్కారం కోసం బీఎస్పీ అవిశ్రాంతంగా కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో అధికార వైఎస్ఆర్పిపి, టిడిపి పార్టీలు ప్రజలను పూర్తిగా మోసగించాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పార్టీల నుండి విసిగి వేసారి ప్రజలు బీఎస్పీ వైపు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. బహుజనులకు రాజ్యాధికారం బిఎస్పి తోనే సాధ్యం అవుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదు: వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి

**కొండంత అండగా, ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ లు ఉన్నారు**
**తామర పురుగు నివారణకు పసుపు, బ్లూ రంగు జిగురు అట్టలు వాడాలి**



చీరాల, ఫిబ్రవరి 06, ప్రజాపాలన : పచ్చి మిర్చి తోటల రైతులు, అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ లు, రైతులకు అండగా ఉన్నారని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి స్పష్టం చేశారు. చీరాల మండలంలోని, కావూరి వారి పాలెం పంచాయతీ పరిధిలోని, పచ్చిమిర్చి తోటలను ఆర్.బి.కె వ్యవసాయ శాఖ అధికారుల తో కలిసి, చైర్మన్ రమణారెడ్డి పరిశీలించారు. మిర్చి తోటలకు పట్టిన తామర పురుగు నివారణకు, పసుపు, బులుగు రంగు జిగురు అట్టలను పెట్టాలని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి సూచించారు. ఈ సందర్భంగా పచ్చిమిర్చి తోటల కు, వైరస్ రావడం జరిగిందని, శాస్త్రవేత్త ల సలహాతో, వైరస్ నివారణకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పచ్చి మిర్చి తోటల రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ ల దృష్టికి, సమస్యను తీసుకు వెళతానని, సమస్య పరిష్కారా నికి వారు వెంటనే కృషి చేస్తారని, శాస్త్రవేత్తలతోను, వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి, ప్రత్యామ్నాయ చర్యలను చేపట్టడం జరుగు తుందని, రైతులకి భరోసా కల్పించారు. శాస్త్ర వేత్తల సలహాతో వైరస్ నివారణ, పసుపు, బ్లూ రంగుల జిగురు అట్టలతో, తామర పురుగు నివారణ సాధ్యపడుతుందన్న, ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. చైర్మన్ కావూరి రమణారెడ్డితో పాటు, ఆర్బికే అధికారిణి ఏమేలియా, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు చిన్న పిచ్చిరెడ్డి, గుదారు రెడ్డి, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సామాజిక సేవలు ప్రశంసనీయం.- ప్రముఖ వైద్యులు డాక్టర్ వరికూటి అమృతపాణి



చీరాల, ఫిబ్రవరి 06, ప్రజాపాలన : ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సామాజిక సేవా దృక్పథం ప్రశంసనీయమని, అమ్మ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, వైసీపీ రాష్ట్రకార్యదర్శి, ప్రముఖ నేత్ర వైద్యనిపుణులు డాక్టర్ వరికూటి.అమృతపాణి అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ, పౌష్టికాహారం తీసుకునేందుకు, మందులు వాడేందుకు కూడా, డబ్బులు లేక, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్న, చీరాల మండలం తోటవారి పాలెం గ్రామానికి చెందిన,కిడ్నీ వ్యాధి బాధితుడు సాయి అనే యువకునికి, అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సహాయాన్ని, డాక్టర్ అమృతపాణి చేతుల మీదగా, సాయి తల్లి శాంతమ్మకు అందజేశారు. అంగలకుదిటి నాగ వీరభద్రా చారి చొరవతో జరి గిన ఈ సామాజిక సేవాకార్యక్రమంలో, అసోసియేషన్ ప్రతినిధులు గాదె.హరిహరరావు, కట్టా రాజ్‌వినయ్‌కుమార్, అత్తులూరి రామారావు, ఏ.నాగవీరభద్రాచారి, దశరధరామయ్య, డాక్టర్ అబ్రహం, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థి విజ్ఞాన్ మంథన్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న పేరాల హైస్కూల్ విద్యార్థులు

**మెమెంటో, ప్రశంసాపత్రాలను అందజేసిన హెచ్.ఎం.సాల్మన్**



చీరాల, ఫిబ్రవరి 06, ప్రజాపాలన : విద్యార్థి విజ్ఞాన మంథన్ రాష్ట్రస్థాయి పోటీల్లో, పేరాల ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు, విశేష ప్రతిభ కనబరిచి, పలువురి ప్రశంసలు పొందారు .వీవీఎం రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న, పేరాల హైస్కూల్ 9వ తరగతి చదువు తున్న అచ్యుత సోమనాథ్ ,దిడ్ల మనోజ్ లని, సోమవారం ఉదయం పేరాల ఆంధ్రరత్న హైస్కూల్‌లో ఘనంగా సత్కరించారు. నెల్లూరు లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో, పాల్గొన్న సోమనాథ్, మనోజ్ లకి, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.సా ల్మన్ రాజు, గైడ్ ఉపాధ్యాయు లు పవని భానుచంద్ర మూర్తి, రాజేంద్రప్రసాద్, వై.గాంధీ, చంద్రశేఖర్, రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చెక్ పవర్ నిలుపుదల అన్యాయం: న్యాయం చేయాలంటూ కలెక్టర్ కు విజ్ఞప్తి



పర్చూరు, ఫిబ్రవరి 06, ప్రజాపాలన : పర్చూరు మండలం, తిమ్మరాజు పాలెం పంచాయతీ సర్పంచ్ చెక్ పవర్ నిలుపుదల చేయుట అన్యాయమంటూ, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వ కార్యదర్శి కోడూరి శేష బ్రహ్మాచారి, బాపట్ల పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు కౌతవరపు జనార్దన్, లు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. పర్చూరు మండలం తిమ్మరాజుపాలెం గ్రామ సర్పంచ్ ఖాజాబీతో కలిసి, న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శేష బ్రహ్మాచారి, కౌతవరపు జనార్దన్ లు మాట్లాడుతూ, అక్రమంగా నిధులు మంజూరు చేసి, చెక్కుల మీద సంతకం చేయాలని, సంతకం చేయని పక్షంలో చెక్ పవర్ రద్దు చేయిస్తామని, బిసి అయి న ఓ మహిళా సర్పంచ్ ని, భయభ్రాంతులకు గురి చేయటం దారుణమన్నారు. అధికార పార్టీ నేతల ఒత్తిడికి తలొగ్గి, అధికారులు రాజ్యాంగ విరుద్ధంగా సర్పంచ్‌ని, ఇబ్బంది పెట్టటం కడుశోచనీయమన్నారు. న్యాయం చేయాలని కోరుతూ, జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. గ్రీవెన్స్ లో బాపట్ల జిల్లా కలెక్టర్ కి అర్జీ అందజేసిన వారిలో, సర్పంచ్ ఖాజాబీ, కోడూరి శేష బ్రహ్మాచారి, కౌతవరపు జనార్దన్ లతోపాటు, బాపట్ల పార్లమెంట్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్, పర్చూరు మండల పార్టీ అధ్యక్షులు షంషుద్దిన్, బాపట్ల పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి అన్నవరపు శ్రీనివాసరావు, పర్చూరు నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి జగన్ కూరపాటి , చెన్నుపాటి కృష్ణ కిషోర్, ఉపసర్పంచ్ సైదా షేక్ తదితరులు ఉన్నారు.

## 347 ఉద్యోగాలు వేయించాం: ప్రవీణ్ చౌదరి



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: గతంలో ఎన్నడూ లేని విధంగా 347 మందికి ఉద్యోగాలు వేయించాం, మార్చిలో మంచి అగ్రిమెంటు చేస్తాం.తాము మంచి చేస్తుంటే అక్కసు ఎందుకు అని పేపరుమిల్లు కార్మిక సంఘం నాయకుడు ప్రవీణ్ చౌదరి ప్రశ్నించారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1992నుంచి2022 వరకు ఎన్ని ఉద్యోగాలు వేయించారో మేం రెండేళ్ళలో అంతకుమించి వేయించామన్నారు. పేపరుమిల్లులో పరంపర 1,2 దశల్లో మొత్తం 347 మందికి ఉద్యోగాలు వేయించామని, సిక్కయి వెళ్ళిపోయే వారు,ఉద్యోగా నికి లోపలకు వచ్చేవారు బాగానే ఉన్నారు.మధ్యలో మీకెందుకు బాధ అని ప్రత్యర్థులను ప్రశ్నించారు.ధర్మం మావైపే ఉందని న్యాయస్థానం తీర్పు చెప్పిందని తెలిపారు. ఎనిమిది యూనియన్లు కలిసి మిల్లువద్ద నిరాహారదీక్ష ప్రారంభించాయి.మధ్యాహ్నం బిర్యానీలు తింటూ ఉంటే ఇక దీక్షకు అర్థమేమిటని ఎద్దేవా చేశారు.రాజానగరంఎమ్మెల్యే జక్కంపూడి రాజా, శివరామ సుబ్రహ్మణ్యం లను కొందరు తప్పుదారి పట్టించారని ప్రవీణ్ చౌదరి అన్నారు.టీడీపీ నాయకుడు ఆదిరెడ్డి వాసు కూడా అనవసరంగా జోక్యం చేసుకున్నారని విమర్శించారు.కార్మిక నాయకులుగా మేం ఉన్నాం.రాజకీయ నాయకులు మిల్లు వ్యవహారంలో తల దూర్చితే ఎలాగ అని ప్రశ్నించారు.విలేకర్ల సమావేశంలో కార్మిక సంఘం నాయకుడు రత్నంరాజు తదితరులు పాల్గొన్నారు.



స్నేహ గ్రూప్ చైర్మన్ డాక్టర్ కటికల శివబాగ్యరావు, ఐఆర్ఎస్ వీఆర్ఎస్ నుంచి మాస్టర్ కి టీవీ ఛానల్ డైరీని స్వీకరిస్తున్న కేశనాగ రాములు, జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు



స్నేహ గ్రూప్ చైర్మన్ కటికల శివ భాగ్యరావు, ఐఆర్ఎస్ వీఆర్ఎస్ నుంచి మాస్టర్ కి టీవీ ఛానల్ డైరీ ని స్వీకరిస్తున్న గడ్డం శంకర్ జనరల్ సెక్రెటరీ నేషనల్ ఫోరం ఫర్ ఎస్సీ ఎస్టీ ఆర్గనైజేషన్

## జగనన్న కాలనీలలో లబ్ధి దారులకు 5లక్షల రూపాయలు ను ప్రభుత్వం మంజూరు చేయాలి




బాపట్ల జిల్లా ప్రజాపాలన ఫిబ్రవరి 6.: జగనన్న కాలనీలలో లబ్ధి దారులకు 5లక్షల రూపాయలు ను ప్రభుత్వం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సి పి ఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బాపట్ల జిల్లా సీపీఐ అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం దారిలో ధర్నా ను నిర్వహించారు. ధర్నా కార్యమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఏమేల్సి జల్లి విల్సన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సి పి ఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జే బి శ్రీధర్,సీపీఐ నాయకులు ,బత్తుల శ్యా మ్యూల్, దుండి కనకారెడ్డి,సైకం రాజశేఖర్, యస్ కె కాలేషా గారి ఖాదర్ బాషా,కోలా వీరాంజనేయులు,ముత్తిరెడ్డి శ్రీనివాస్,వల్లేపు నర్సింహ,యస్ కె షంషుంబి,మామిదినబత్తుల అశోక్, తదితరులు,జగనన్న కాలనీ లబ్ధి దారులు,పలువురు ధర్నా లో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై జనసేన పోరాటం



నరసాపురం, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) :వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జనంలోకి జనసేన కార్యక్రమం 8వ రోజు సోమవారం నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరు మండలం కొండావారి పాలెం, కన్నాయిగూడెం గ్రామాలలో నిర్వహించారు. జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యుడు, నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామాలలోని ఇంటింటికీ తిరిగి జనసేన పార్టీ సిద్ధాంతాలు ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యల ఆరా తీసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ గ్రామాలలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రహదారులు గుంతలమయం కావడంతో తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామాలలో సరైన త్రాగునీటి వసతులు కూడా లేకపోవడంతో ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయా సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా దృష్టి పెట్టాలని లేనిపక్షంలో ప్రజల తరపున జనసేన పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లాటి గోపీకృష్ణ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వాతాడి కనకరాజు, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, నిప్పులేటి తారకరామారావు, దూది బాబు, బొక్కా చంటి, ఉప్పులూరి రాంబాబు, లక్కు బాబి, దాసరి కృష్ణాజి, కొల్లాబత్తుల మహేష్, నల్లి నాగరాజు, ముక్కు గిరి, గూడపాటి శ్రీకాంత్, మాదిరెడ్డి బాలాజీ, విల్లూరి లాజర్, లింగంపల్లి మోహనరావు, యన్నాబత్తుల పెంటయ్య, కొల్లాబత్తుల జేమ్స్, అందే కొండ, నల్లం సురేష్, గజ్జరపు మురళి, వెంకట ఫణి, పలువురు నియోజకవర్గ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## పట్టణాల్లో సంభవించే వరదలు మీద మూడు రోజుల అవగాహన సదస్సు..: డాక్టర్ వై ఆర్ సత్యజీరావ్




నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టులో భాగంగా మూడు రోజుల అవగాహన సదస్సును నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ కాకినాడ హెడ్ డాక్టర్ వై ఆర్ సత్య జి రావు, పోలవరం ఇరిగేషన్ అధికారి పీవీ వెంకటరమణ తెలిపారు. పట్టణాల్లో సంభవించే వరదలు మీద మూడు రోజులు లఅవగాహన సదస్సులో కాకినాడ లో గల తన కార్యాలయంలో వారు మాట్లాడుతూ నేషనల్ హైడ్రాలజీ రాష్ట్రంలోనే కాక దేశంలో అనేక ప్రాంతాలలో అలాగే ప్రస్తుతం వినియోగిస్తున్నటువంటి ఆధ్యాత్మికమైనటువంటి ఉపగ్రహ చాయ చిత్రాలు అలాగే హైడ్రాజికల్ మోడల్ నుంచి ఇవన్నీ మనకివరదలు అరికట్టడానికి ఎలా ఉపయోగపడతాయి తెలియజేయడానికి, వచ్చే వరదల్ని ముందుగా అంచినా వేసుకుని తక్కువ డ్యామేజెస్ ని మనం ఎలాగా ఎస్సీవ్ చేసుకోవచ్చు తెలుసుకోవడానికి ఈ సమావేశం ఉపయోగపడుతుందన్నారు. ఒక వరద వచ్చిందంటే ఆ వరద ఎంత కాలం వస్తుందనేవి ఈరోజు మనకున్నటువంటి అందుబాటులో ఉన్నటువంటి అనేక టూల్స్ వల్ల ఇది పాసిబుల్ కాబట్టి ఈ న్యూ టెక్నాలజీని మన రాష్ట్ర ప్రభుత్వ ఆఫీసర్స్ కి అందజేయాలని ఈ మూడు రోజులు వాళ్లకి సంబంధించిన సాఫ్ట్వేర్ మీద ట్రైనింగు అలాగే మెయిన్ చేసినటువంటి ఇండియాలో అనేక ప్రాంతాల్లో చేసినటువంటి స్టడీస్ ముఖ్యంగా పాట్నా బీహార్ తమిళనాడులో చెన్నై తెలంగాణలో హైదరాబాద్ మేము చేసిన స్టడీస్ ద్వారా వాళ్లలో అవగాహ టెక్నాలజీ ట్రాన్స్ఫర్ ని పెంపొందించడానికి అందుబాటులో తేవాలని ఈ మూడు రోజులు అవగాహన కార్యక్రమంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ వి ఎస్ జయ కాంత్ డాక్టర్ ఆర్ వెంకటరమణ, శాస్త్రవేత్తలు తదితర సిబ్బంది పాల్గొన్నారు

## అను శ్రీ సమక్షంలో 49 వార్డు నుంచి భారీ సంఖ్యలో జనసేన పార్టీలోకి చేరికలు



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి:స్థానిక 49 వార్డులో పటాన్ ఖాన్ మరియు గొల్తి రాంబాబు ఆధ్వర్యంలో సుమారు 75 మంది జనసేన పార్టీలోకి చేరికలు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ నగర ఇంచార్జి అనుశ్రీ సత్యనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ఆయనకు ప్రజలు మంగళహారతులు, తీన్మార్ వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రోజు రోజుకి జనసేన పార్టీకి ప్రజాదరణ పెరుగుతుందని, శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయం మేరకు అధికారపార్టీ వ్యతిరేక ఓట్లు చీలకుండా తమపార్టీ నిర్ణయం ఉంటుందన్నారు. తమ పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్, గారు నాదెండ్ల మనోహర్ గారు, జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ గారు మచ్చలేని నాయకులని వారి ఆధ్వర్యంలో జనసేన పార్టీ నగర ఇంచార్జి గా బాధ్యతలు నిర్వర్తించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ ముఖ్యంగా మహిళలు మా అధినేత పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి స్వచ్ఛందంగా వచ్చి పార్టీలో చేరడం చాలా ఆనందపూర్వకంగా ఉందని పేర్కొన్నారు పార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుందని ప్రతి ఒక్కరు పార్టీని బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆయన కొనియాడారు త్వరలోనే వైసీపీ పాలనను ప్రజలందరూ తరిమి తరిమి కొడతారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ వైవిడి ప్రసాద్, ఉపాధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు పైడిరాజు, నల్లంశెట్టి వీరబాబు, కార్యదర్శులు అల్లాటి రాజు, గుణ్ణం శ్యాంసుందర్, సంయుక్త కార్యదర్శులు దేవకివాడ చక్రపాణి ,పొట్నూరు శ్రీనివాస్ ఠాగూర్ ,జనసేన యువ నాయకులు బయ్యపునీడి సూర్య, మరియు చౌకొండ మురళి, నర్సిపూడి రాంబాబు, దుర్గాప్రసాద్, గుణ మాసానాని మరియు జన సైనికులు వీర మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## "జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను" ప్రారంభించిన ఎమ్మెల్యే




శ్రీకాలహాస్తి. ప్రజాపాలన ప్రతినిధిశ్రీకాళహస్తి ప్రభుత్వ ఉన్నత పాటశాల (బాలుర) లో ఏర్పాటు చేసిన "జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను" ప్రారంభించిన MLA బియ్యపు మధుసూధన్ రెడ్డి , విట్టపు బాలసుబ్రమణ్యం ,జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణా రెడ్డి డీఈఓ శేఖర్ DyEo గూడూరు శివ ప్రకాష్ రెడ్డి ఆర్డీఓ రామారావు తదితరులు.ముందుగా జ్యోతి ప్రజ్వలన కావించి,ఈ సైన్స్ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,విద్యార్థులు చిన్నతనం నుండే వినూత్నమైన ఆలోచనతో ఉపాధ్యాయుల యొక్క సలహాతో నూతన సాంకేతిక పరిజ్ఞానం తగ్గట్టుగా ప్రయోగాలు చేసి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలియజేశాతు

## కలిచేడు, తలుపూరు (ఎం.ఎం.ఎల్.డబ్ల్యూ.ఓ) పాఠశాలల అభివృద్ధికి మార్గం సుగమం

శ్రీకాలహాస్తి ప్రజాపాలన ప్రతినిధి :తిరుపతి ఎంపీ గురుమూర్తి చొరవతో అధ్యాపక నియామకాలకు మరియు పాఠశాలల ఆధునీకరణకు శాఖా పరమైన ఆదేశాలు జారీ చేసిన కేంద్ర కార్మిక శాఖా మంత్రి భూపేంద్ర యాదవ్. తిరుపతి పార్లమెంట్ పరిధిలోని వెంకటగిరి నియోజకవర్గం, సైదాపురం మండలం, తలుపూరు (ఎం.ఎం.ఎల్.డబ్ల్యూ.ఓ) పాఠశాలల దుస్థితి తెలుసుకొని చలించిన తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గత సంవత్సరం జరిగిన పార్లమెంట్ సమావేశాలలో జీరో అవర్లో ఈ అంశాన్ని లేవనెత్తారు, అనంతరం ఈ విషయం పై ఢిల్లీలో పలు మార్లు సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖా మంత్రిని కలిసి విన్నవించారు. ఎట్టకేలకు స్పందించిన కేంద్ర మంత్రిత్వ శాఖ ఎంపీ గురుమూర్తికి సమాధానమిస్తూ హైదరాబాద్‌లోని వెల్ఫేర్ కమీషనర్, ఎల్‌డబ్ల్యుఓ అధికార పరిధిలో కేంద్ర మంత్రిత్వ శాఖచే నిర్వహించబడుతున్నాయని తెలియజేసారు. ఈ పాఠశాలలో అధ్యాపకుల కొరత తీర్చేందుకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సహకారంతో నియామకాలు పూర్తి చేయాలని అలాగే సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో పాఠశాల భవనం యొక్క మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి సంబంధిత అధికారులతో ప్రాధాన్యతా ప్రాతిపదికన చర్యలు తీసుకోవలసినదిగా హైదరాబాద్‌లోని వెల్ఫేర్ కమీషనర్ ని ఆదేశించినట్లుగా తెలియజేసారు. కేంద్ర మంత్రిత్వ శాఖ నుండి అందిన లేఖలో పాఠశాలల అభివృద్ధి ప్రాధాన్యతా ప్రాతిపదికన అబివృద్ధి చేయబడుతుందని కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి తిరుపతి ఎంపీ ధన్యవాదాలు తెలియజేసారు. ఇదిలా ఉండగా కలిచేడు, తలుపూరు గ్రామాల్లోని పాఠశాల భవనాలను పరిశీలించి శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల పునరుద్ధరణకు అంచనాలు సమర్పించాలని తిరుపతిలోని సీపీడబ్ల్యూడీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను కోరినట్లు హైదరాబాద్‌లోని వెల్ఫేర్ కమీషనర్ కార్యాలయం తెలియజేసిందని ఆ లేఖలో తెలిపారు. దీనికి సంబంధించి సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ నుండి అంచనాలు అందిన తదుపరి బడ్జెట్ కేటాయించబడుతుందని తెలియజేసారు.

## శ్రీకాళహస్తి మండలం ఎర్ర గుడిపాడు గ్రామస్తులతో జగన్నాథం నాయుడు మాట మంతి

శ్రీకాళహస్తి. ప్రజాపాలన ప్రతినిధి :ఎర్రగుడిపాడు గ్రామస్తులతో బొల్లినేని జగన్నాథ నాయుడు మాట మంత్రి కార్యక్రమంలో నేనున్నానంటూ భరోసా ఇస్తూ ప్రజల యొక్క బాధలు గ్రామం యొక్క సమస్యలు తెలుసుకుంటూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ గ్రామంలో ఒక్కడ నీ అంటూ పరిచయం చేసుకుంటూ రాబోయే




ఎన్నికల్లో నేను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ప్రజలకు తెలుపుతూ గ్రామ ప్రజలు నన్ను ఆశిర్వాదించాల్సిందిగా కోరుతున్నట్టు తెలిపారు.

## ప్రతి గడపకు సంక్షేమ పథకం.... ప్రతి గ్రామానికి కోట్ల రూపాయలతో అభివృద్ధి

**నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 6 (ప్రజా పాలన ప్రతినిధి): ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రతి కుటుంబం సంక్షేమ పథకాలతో అభివృద్ధి చెందుతుందని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాన్ రెడ్డి అన్నారు రొంపిచర్ల మండలంలోని కల్ల కుంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి 100 బీసీ కులాలు చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి నల్లకుంటలోని వైయస్సార్ అభిమానులు ఘనస్వాగతం పలికారు పూలమాలలతో కనక తప్పెటతో స్వాగతం పలికారు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించి హారతులతో స్వాగతం పలికారు మళ్లీ మీరే రావాలంటే వచ్చే ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మూడోసారి గెలిపించుకుంటామంటూ కార్యకర్తలు కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 100 కుటుంబాలు వారికి కండువుల గప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చాలా రోజుల నుండి బి.సి నాయకులును అధిక మందిని తమ పార్టీలో తీసుకొని రావాలని అనేక మంది పార్టీ నాయకులు అనేక ప్రయత్నాలు చేశారు.కానీ తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో శ్రమించి కర్లకుంట బి.సి కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ నుండి తమ పార్టీలోకి తీసుకొని వచ్చార ని అన్నారు.మొట్ట మొదటి సారిగా కర్లకుంట కంచు కోటను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బద్దలు కొట్టడం జరిగిందని , బత్తుల వెంకటేశ్వర్లు, టీ.అక్కయ్య, దేవుళ్ళ.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అనేక మంది వడ్డెర కార్యకర్తలు మన పార్టీలో చేరటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. పెద్దమ్మ తల్లి సాక్షిగా తెలుగుదేశం కంచుకోట కదిలిందని తెలిపారు. నియోజకవర్గంలో కోట్ల రూపాయల డబ్బుతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరిచామని సిసి రోడ్లు సైడ్ కాలవలు నిర్మాణాలు చేపట్టామని ప్రతి గ్రామం వైయస్సార్ ప్రభుత్వంలోని అభివృద్ధి చెందిందని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో బీసీలకు జగన్ పెద్దపేట వేశాడని అన్నారు మంత్రి పదవుల్లో బీసీలకు ఎక్కువ స్థానాలు ఇచ్చిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్కే దక్కుతుందని అన్నారు. రానున్న ఎన్నికలలో జగన్ మళ్ళీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని అన్నారు ప్రతి ఒక కార్యకర్త చాలా ఉత్సాహంగా పనిచేస్తున్నారని రానున్న ఎన్నికలలో వైయస్సార్ ప్రభంజనం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,మండల నాయకులు,గ్రామ నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 10 నుండి 28 వరకు జనసేన పార్టీ మూడో విడత క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం



కారంపూడి...ఫిబ్రవరి06...ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని జనసేన పార్టీ నాయకుడు %వీఖ% నాయుడు మాట్లాడుతూ జన సైనికులు కుటుంబాలకు భరోసా కల్పించేలా ప్రమాదవశాత్తు గాయపడిన వారిని ఆదుకునేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జనసేన పార్టీ మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో జరుగుతుంది అనీ కారంపూడి మండలంలోని జనసేన పార్టీ కార్యాలయం మరియు జన సైనికుడు ఎస్ఎంకే నాయుడు సభ్యత్వ కార్యక్రమం చేపడుతున్నారు పవన్ కళ్యాణ్ అభిమానులు జనసైనికులు ప్రతి ఒక్కరు సభ్యత్వ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు ఎవరైనా సభ్యత్వ నమోదు చేసుకోవాల్సి ఉంటే ఈ నెంబర్ ని సంప్రదించండి 95818 84143 ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెంటపాళ్ల యూనియన్ బ్యాంక్ కు తాళాలు వేసిన ఖాతాదారులు

సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: బ్యాంక్ అధికారులను లోపలికి వెళ్లకుండా అడ్డగించి బయట గేటుకు తాళాలు వేసి గేటు ముందు బైఠాయించిన మహిళలు తమ గోల్డ్ పోయిందని ఫిర్యాదు ఇచ్చిన ఇంతవరకు బ్యాంక్ అధికారులు వివరణ ఇవ్వలేదు..గత నెలలో మాయమైన బంగారం తమకు ఎప్పుడు వస్తుందో తెలపాలంటూ బ్యాంకు ముందు ఆందోళన చేస్తున్న మహిళలు రైతులుత్వరితగతిన తమ బంగారం వివరాలను బ్యాంక్ అధికారులు తమకు తెలియజేయాలని, బంగారాన్ని ఇప్పించాలని డిమాండ్ చేస్తున్న ఖాతాదారులు,రైతులు మహిళలుగొడవ లేమి జరగాకుండా ముందస్తు రంగ ప్రవేశం చేసిన పోలీసులు.

## చెన్నూరు రమాదేవి మృతదేహానికి నివాళులు అర్పించిన బొల్లినేని జగన్నాథం నాయుడు



శ్రీకాళహస్తి ప్రజపాలన ప్రతినిధి :శ్రీకాళహస్తి మండలం ఎం ఎం సి కండ్రిగ గ్రామంలో చెన్నూరు రమాదేవి అనారోగ్యంతో మరణించారు ఆమె భౌతిక కాయానికి బొల్లినేని జగన్నాథం నాయుడు పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## ఆంధ్రప్రదేశ్ లో అవినీతి లేని అభివృద్ధి జరగాలి

**ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర మహిళా కన్వీనర్ డాక్టర్ శీతల**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 6 (ప్రజా పాలన ప్రతినిధి.): ఆంధ్రప్రదేశ్లో రాజకీయ ప్రక్షాళన జరగాలని ఢిల్లీ తరహా అవినీతి లేని అభివృద్ధి జరగాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కన్వీనర్ డాక్టర్ శీతల అన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఆమ్ ఆద్మీ పార్టీని బలోపేతం చేయడానికి పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతల్ మాట్లాడుతూ ఢిల్లీ తరహా అవినీతి లేని అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ లో జరగాలని కోరుకుంటున్నాను అని అన్నారు ఢిల్లీ తరహా న్యాయమైన విద్య వైద్యం విద్యుత్ మరియు తాగునీరు ప్రజలకు అందించాలని కోరారు రైతన్నలకు న్యాయం జరిగేలా రైతుకు గౌరవం దక్కేలా ప్రభుత్వం ఉండాలని అన్నారు మహిళలకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించే వ్యవస్థను వారికి ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో రాజకీయ మార్పు కోసం చేయి చేయి కలుపుదామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నాగభూషణం డిస్ట్రిక్ట్ సెక్రటరీ వైజాగ్ శిరీష శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




AMBEDKAR RAJANEETHI MOVEMENT INDIA

బహుజనులారా... మేల్కొనండి...

- అల్ప సంఖ్యాకులైన అగ్రవర్ణాలు ఓటును అడుక్కుంటారు
- దయార్థ హృదయులైన బహుజనులు వారికి ఓటేస్తారు
- అత్యధిక జనాభా గలిగిన బహుజనులు సమస్యలు తీర్చమని అగ్రవర్ణాలను అడుక్కుంటారు
- అధికారంలో ఉన్న అగ్రకుల నాయకులు వీటిని పెడచెవిన పెట్టి, ఏళ్ల కొద్దీ సమస్యలను దాటవేస్తారు
- ఇదీ మన 75 సంవత్సరాల ప్రజాస్వామ్యం

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితిని బలపరచండి
అడుక్కునే సంస్కృతిని సమాధి చెయ్యండి

డాక్టర్. కె. శివభాగ్యారావు బహుజన్,IRS-vrs
చైర్మన్ & ఫౌండర్ స్నేహా గ్రూప్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**మంగళవారం 07, ఫిబ్రవరి 2023**

# 'అప్పర్ భద్ర'తో రాయలసీమకు ముప్పు !

కర్ణాటకలో నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో రూ.5,300 కోట్లు కేటాయించడం రాయలసీమ నీటి వనరులకు తీవ్ర ప్రమాదంగా మారింది. కర్ణాటకలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు రెండు రాష్ట్రాల్లోని కరువు ప్రాంతాల ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించడానికి బిజెపి సిద్ధమైంది. మతాల మధ్య, ప్రాంతాల మధ్య నిరంతరం ఘర్షణలు రాజేసి అందులోంచి అధికార పీఠాన్ని దక్కించుకోవడమే బిజెపి, దాని మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ రాజకీయ విధానం. నిత్యం కరువులకు గురవుతున్న రాయలసీమ జిల్లా ప్రజలకు కొంత మేరకైనా సాగు, తాగు నీరు అందించే తుంగభద్ర ప్రాజెక్టు పైన నిర్మించే 'అప్పర్ భద్ర' వల్ల రాయలసీమ ఎడారిగా మారనున్నది. కర్ణాటకలో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బిజెపి దొడ్డిదారిన అధికారాన్ని చేజిక్కించుకుంది. రానున్న ఎన్నికల్లో గెలవడం కోసం రాయలసీమను బలిపెట్టడానికి సిద్ధమై అప్పర్ భద్ర ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నది. రాయలసీమ డిక్లరేషన్ అంటూ హడావుడి చేసిన ఆంధ్ర బిజెపి నాయకులు మౌన ముద్రలో వున్నారు. మన రాష్ట్ర నీటి వాటాను, ప్రభుత్వ అభ్యంతరాలను ఏ మాత్రం ఖాతరు చేయకుండా 'అప్పర్ భద్ర'కు అనుమతులు, నిధులు ఇస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ నిరంకుశ చర్యలపై పోరాడాల్సిన వైసిపి, టిడిపి తక్షణ రాజకీయ ప్రయోజనాల కోసం తాపత్రయ పడుతున్నాయి. 'ప్రశ్నిస్తా' అంటూ ప్రసంగించే జనసేన నాయకులు 'అప్పర్ భద్ర' పై ఎందుకని ప్రశ్నించరు? రాయలసీమ ఏమైతేనేమి! బిజెపితో దోస్తీ చెడకుండా వుంటే మహాభాగ్యం అని ఈ పార్టీలు అనుకుంటున్నాయా?అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలకు తుంగభద్ర నుండి వచ్చే నీరే ప్రధాన సాగునీటి వనరు. స్వాతంత్ర్యానికి పూర్వం రాయలసీమ ప్రాంతాన్ని నైజాం నవాబులు బ్రిటీష్ వారికి దత్తత ఇచ్చారు. అందుకే ఈ ప్రాంతాన్ని దత్తమండలాలు అంటారు. ఈ దత్త మండలాలను బ్రిటీష్ అధికారులు పీల్చి పిప్పి చేశారు. అందువల్ల నిత్యం కరువు కాటకాలతో లక్షల మంది ఆకలి చావులకు గురయ్యారు. చరిత్రలో ప్రసిద్ధికెక్కిన డొక్కల కరువు తర్వాత రాయలనాటి చెరువుల మరమ్మతులతో పాటు, కొత్త సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టారు. అందులో భాగంగా తుంగభద్రా నది మీద కర్ణాటక లోని బళ్ళారి జిల్లా హొస్పెట్ వద్ద 1943లో తుంగభద్ర డ్యామ్ నిర్మాణం చేపట్టి 1953లో పూర్తిచేశారు. ఇది కర్ణాటక-ఆంధ్ర రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టుగా నిర్మించబడింది. డ్యామ్ నిర్మించిననాటికి నీటి నిల్వ సామర్థ్యం 133 టిఎంసీలు. పూడిక కారణంగా ప్రస్తుతం సుమారు 100 టిఎంసీల నిల్వ సామర్థ్యం మాత్రమే వుంది. ఆంధ్రప్రదేశ్‌కు 72 టిఎంసీలు, తెలంగాణకు 6.51 టిఎంసీలు, కర్ణాటకకు 151.49 టిఎంసీల నీటిని కేటాయించారు. ఈ కేటాయింపుల నీటిని సంపూర్ణంగా వినియోగించుకోవాలంటే సంవత్సరానికి రెండు పర్యాయాలు డ్యామ్ నిండాలి. భద్రా నదిలో వచ్చే వరదల వల్ల అత్యధిక సంవత్సరాలు డ్యామ్ నిండుతుంది.ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన నీటిని తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలు, కె.సి.కెనాల్ ద్వారా వినియోగించుకుంటున్నాము. ఎగువ కాలువ కింద సాగు కావలసిన మొత్తం ఆయకట్టు సుమారు 3 లక్షల ఎకరాలు. అందులో దుర్భిక్ష ప్రాంతమైన అనంతపురం జిల్లాలోని మొత్తం 26,75,764 ఎకరాల సాగుభూమిలో కేవలం 1,45,236 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందే ఏకైక వనరు ఇదే. జిల్లాలో నిరంతరంగా వస్తున్న కరువుల వల్ల ఈ సాగునీటి పథకం క్రమంగా తాగు నీటి పథకంగా మారిపోయింది. తుంగభద్ర నుండి వచ్చే నీటితో కర్నూలు జిల్లాలో 14,744 ఎకరాలు, కడప జిల్లాలో 1,40600 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడింది. అయితే ఇప్పుడు మూడు జిల్లాలకు కలిపి లక్ష ఎకరాలకు కూడా నికర సాగు నీరు అందడంలేదు. మైలవరం ప్రాజెక్టు కింద కడప జిల్లాలో 68,749.934 ఎకరాలు, పులివెందుల బ్రాంచ్ కెనాల్ కింద 50,810 ఎకరాలు, కెసి కెనాల్ కింద కడప జిల్లాలో 92,001 ఎకరాలు, కర్నూలు జిల్లాల్లో 1,73,627 ఎకరాలు, తుంగభద్ర దిగువ కాలువ కింద కర్నూలు జిల్లాలో 1.51లక్షల ఎకరాల ఆయకట్టు వుంది. ఈ ప్రాజెక్టులు, కాలువలన్నీ తుంగభద్ర డ్యామ్ పైన ఆధారపడినవే. డ్యామ్ పైభాగాన వున్న కర్ణాటక రైతులు ఇప్పటికే అదనపు నీటిని వినియోగించుకుంటూ కింది ప్రాంతాలకు కేటాయించిన నీరు అందే అవకాశం క్రమంగా తగ్గిపోతున్నది. అకాల వర్షాల వల్ల వచ్చిన వరద నీటిని నిల్వ చేసుకునేందుకు గాని, హెచ్‌ఎల్‌సి కాలువకు సమాంతర కాలువ నిర్మాణానికి గాని మన రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయలేదు. తుంగ, భద్ర నదుల ద్వారా వచ్చే నీటిని తుంగభద్ర డ్యామ్‌లో నిల్వ చేసి అక్కడి నుండి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రాలకు దామాషా ప్రకారం పంపిణీ జరిగింది. కర్ణాటకలో ప్రస్తుతం భద్రావతి నది పై భాగాన కర్ణాటక పశ్చిమ ప్రాంతంలో 'అప్పర్ భద్ర' మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. తుంగ, భద్ర నదుల నుండి నీటిని తోడుకోవడం ద్వారా కర్ణాటక లోని వెనుకబడిన చిత్రదుర్గ, చిక్‌మగళూరు, దావణగెరె, తుముకూరు జిల్లాల్లో దాదాపు 2,25,515 హెక్టార్లకు సాగునీరు అందించడానికి ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో నికరమైన నీటిని ఈ జిల్లాలకు అందించడం, భూగర్భ జలాలను అభివృద్ధి చేయడం, తాగునీటి కోసం 367 చేరువులను 50 శాతం సామర్థ్యంతో నింపడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యాలుగా కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది. 2018-19 ధరల ప్రకారం ఈ ప్రాజెక్టు అంచనా రూ.21,473.67 కోట్లు. ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విన్నవించడం, కేంద్రం ఆమోదించడం జరిగింది. కృష్ణా బేసిన్‌లో భాగంగా వున్న తుంగభద్ర డ్యామ్‌పై దిగువనున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అభిప్రాయాలను, అభ్యంతరాలను ఏ మాత్రం పరిగణ లోకి తీసుకోలేదు. రెండు దశల్లో పూర్తి చేయనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మొదటి దశలో 17.4 టిఎంసీలు, రెండవ దశలో 29.9 టిఎంసీల నీటిని కర్ణాటక తుంగభద్ర డ్యామ్ లోకి రాకుండా తోడేసుకుంటుంది. ఆ మేరకు దిగువనున్న హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి, పోతిరెడ్డిపాడు, రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ కింద వున్న ఆయకట్టు పూర్తిగా నష్టపోతుందని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరాలు పెట్టాయి. చట్టాల మీద, ప్రజాస్వామ్య వ్యవస్థ మీద ఏమాత్రం గౌరవం లేని బిజెపి ఏకపక్షంగా 'అప్పర్ భద్ర' నిర్మాణానికి సిద్ధమైంది. ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక కర్ణాటక లోని కరువు ప్రాంతాలను అభివృద్ధి చేయడం కంటే ఈ ప్రాజెక్టు గురించి నాలుగు జిల్లాల్లో ప్రచారం చేసుకొని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి లబ్ధి పొందడమే ప్రధాన అంశంగా వుంది.కర్ణాటక అభివృద్ధి మీద బిజెపికి చిత్తశుద్ధే వుంటే గతంలో తాను అధికారంలో వున్నప్పుడు కాని, ప్రస్తుతం దొడ్డిదారిన అధికారాన్ని ఆక్రమించుకున్న ఈ మూడు సంవత్సరాల్లో కాని సాధించిన పురోగతి ఏమిటో రేపటి ఎన్నికల్లో ప్రజలకు వివరించుకోవాల్సి వస్తుంది. అధికారాన్ని అడ్డంపెట్టుకొని నిత్యం మత ఘర్షణలు, విద్యాలయాల్లో హిజాబ్, మాంస విక్రయ కేంద్రాల వద్ద హలాల్, మసీదుల ముందు అల్లర్ల లాంటి సమస్యలను రగిలిస్తూ తమ మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్‌ను బలపరచుకునేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను ఆ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. మతతత్వాన్ని ప్రశ్నించే గొంతులను అణచివేయడం కోసం క్రూరంగా హత్యలకు పాల్పడ్డారు.

# త్రిపుర ఎన్నికలపై దేశం దృష్టి



ఈ నెల 16న శాసనసభ ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో త్రిపుర ఒక ప్రత్యేకత సంతరించుకుంది. ఒక్కసారి మినహా 1978 నుంచి 2018 వరకూ అవిచ్ఛిన్నంగా పాలించిన వామపక్ష కూటమి గత ఎన్నికల్లోనే అధికారం కోల్పోయింది. గతంలో 1988లో కేంద్ర కాంగ్రెస్ చేసినదాన్ని మించి 2018 ఎన్నికల్లోనూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వ నిర్బంధకాండ అందుకు కారణమైంది. కేంద్రం కుటిల రాజకీయాలు, రాజకీయ కక్ష సాధింపు, అన్నిటికీ మించి అధికార దుర్వినియోగం అన్నీ కలిసి ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న మాణిక్ సర్కార్ ప్రభుత్వం దిగిపోవడానికి కారణమైనాయి. విప్లవకుమార్ దేవ్ అధికారం చేపట్టిన మరుసటి రోజు నుంచి సిపిఎం కార్యకర్తలపై కార్యాలయాలపై దాడులు నిత్యకృత్యమైనాయి. మరీ ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో హద్దూ ఆపూలేని దౌర్జన్యాలు, హత్యాకాండ తాండవించింది. ఈ నిరంకుశత్వం చివరకు బిజెపినీ అంతర్గతంగా దెబ్బతీసింది. విప్లవ దేవ్ ఏకపక్ష పోకడలు ఆ పార్టీలోనూ విమర్శకు గురైనాయి. 2022 మే లో విప్లవ దేవ్‌ను మార్చి ఆ స్థానంలో మాణిక్ సాహా ను ప్రతిష్టించడం ద్వారా కేంద్ర నాయకత్వం ప్రజల్లో వ్యతిరేకతను చల్లార్చేందుకు విఫలయత్నం చేసింది. అదేమీ జరక్కపోగా తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొనడానికి ఢిల్లీ నేతలు దిగివచ్చి ప్రచారం నెత్తిన వేసుకున్నారు. ఈ చిన్న రాష్ట్రంలో సభలకు ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా, అధ్యక్షుడు నడ్డా, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ పదేపదే పర్యటించాల్సి వస్తున్నది. అయినా అనుమానంగానే వుండటంతో అలవాటైన హింసాకాండను మరింత ఉధృతం చేయడం అధికార పార్టీ అభద్రతకు అద్దం పడుతున్నది. టికెట్ల పంపిణీ, అభ్యర్థుల ఎంపిక కూడా సమస్యగానే తయారైంది. గతంలో అధికారానికి రావడానికి ప్రత్యేకంగా సహాయపడిన ఇండీజినియస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర (ఐపిఎఫ్‌టి-దేశీయ గిరిజన సంఘటన) పొత్తు కొనసాగించడమే గాక విలీనం చేసుకోవడానికీ తంటాలు పడింది. కానీ చివరకు వారి స్థానాలలో వారే పోటీ చేస్తున్నారు. అప్పట్లో వేర్పాటువాదంతో తిప్రలాండ్ పేరిట గిరిజన ప్రాంతాల విభజన కోసం ఈ పార్టీ ఉద్యమాలు నడిపి ఉద్రిక్తతకు కారణమైంది. ఈశాన్య ప్రాంతాల నేపథ్యం, విభజన సమస్యలు తెలిసినా బిజెపి నాయకత్వం కేవలం ఎన్నికల గెలుపుకోసం ఆ పార్టీని అక్కున చేర్చుకున్నది. ఇప్పుడు అదే తిప్రల్యాండ్ నినాదాన్ని కాంగ్రెస్ నుంచి బయటికి వచ్చిన మాజీ అధ్యక్షుడు ప్రద్యోత్ విక్రమ్ మాణిక్యదేవ్ వర్మ ఏర్పాటు చేసిన తిప్రామోతా పార్టీ తరపున ఈ నినాదం నెత్తికెత్తుకున్నారు. కేంద్రం పైకి నిరాకరించినప్పటికీ గతంలో ఐపిటిఎఫ్‌తో మైత్రి కారణంగా గట్టిగా వ్యతిరేకించడం లేదు. పైగా మాజీ ముఖ్యమంత్రి విప్లవకుమార్ దేవ్ ఈ కోర్కెలు బిజెపితో కలవకుండా సాధ్యం కావని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు.

**సైద్ధాంతిక రాజకీయ దాడి**

నిజం చెప్పాలంటే బిజెపి ఇంతగా కేంద్రీకరణ చేయడం వెనక లోతైన కారణాలున్నాయి. సైద్ధాంతికంగా, రాజకీయంగా తమకు అతి ప్రధాన ప్రత్యర్థులుగా వున్న సిపిఎం, వామపక్షాలను దెబ్బతీయాలన్నదే గతంలోనూ ఇప్పుడూ దాని ఏకైక సూత్రం. మాకు ఒక కార్పొరేటర్ కూడా లేని త్రిపురలో అన్నేళ్ల పాటు పాలించిన వామపక్షాలను ఓడించామని వారు ప్రతిసారీ ప్రతిచోటా టముకు వేసుకుంటారు. అందుకు అనుసరించిన అప్రజాస్వామిక పోకడలను గురించి చెప్పరు.నిజానికి ఇది కేంద్రాన్ని పాలించే పార్టీగా బిజెపి బాధ్యతా రాహిత్యం కూడా. నిరంతర అశాంతితో రాజకీయ అస్థిరతతో అతలాకుతలమవుతున్న ఈశాన్య భారతంలో ఒకే ఒక సుస్థిర ద్వీపంగా ప్రత్యామ్నాయ దీపంగా వెలుగొందిన రాష్ట్రం త్రిపుర. బాగా వెనకబడిన గిరిజన ప్రధానమైన ఆ రాష్ట్రంలో ప్రజానుకూల విధానాలతో విజయపరంపరతో పురోగమించింది. దేశానికే ఆదర్శమైన నిరాడంబర ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న నేత మాణిక్ సర్కార్. ఆ ప్రభుత్వాన్ని, రాష్ట్రాన్ని బలోపేతం చేసి సున్నితమైన ఈశాన్య సరిహద్దులో శాంతిసామరస్యాలకు దోహదం చేయడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. నరేంద్రమోడీ ప్రధాని బాధ్యతలు చేపట్టిన కొత్తలోనైతే మీ ఒక్క రాష్ట్రమే ఎలా శాంతియుతంగా వుండగలుగుతున్నదని మాణిక్ సర్కార్‌ను వాకబు చేశారు కూడా! కాని కేంద్రంలోని బిజెపి, దాని ప్రత్యక్ష పరోక్ష రాజకీయ నేస్తాలు త్రిపురను ఎలాగైనా వశం చేసుకోవాలని రకరకాల విచ్ఛిన్న శక్తులకు పాలుపోసి పెంచుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ మరోసారి విజయం సాధించడం ఈ తరహా కుట్రలు కుత్సితాలు పెరగడానికి దారితీసింది, ఈ విచ్ఛిన్నకర ప్రయత్నాలు రాజకీయ కుట్రలూ రెండు స్థాయిల్లో సాగాయి. మొదటిది సంప్రదాయికంగా ఈశాన్య భారతంలో సమస్యగా వున్న గిరిజన గిరిజనేతర ఐక్యతకు చిచ్చుపెట్టడం. రెండు బిజెపి వెనక వుండి తృణమూల్ కాంగ్రెస్‌ను ఎగదోసి వామపక్ష ప్రభుత్వాన్ని దెబ్బతీయడం. వామపక్షాలను దించే ఏకైక లక్ష్యంతో రాజధాని అగర్తలాలో తిప్రీలాండ్ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకై ఆందోళన పేరిట జరిగిన అరాచకం అందులో భాగమే. వాస్తవానికి 1980లో నృపేన్ చక్రవర్తి నాయకత్వంలో రెండవసారి వామపక్ష సంఘటన అధికారం చేపట్టినప్పుడే త్రిపుర ఉపజాతి సమితి, ఆమ్రబెంగాలి అనే దురభిమాన సంస్థ, హింసాత్మక శక్తి ఆనంద్‌మార్గ్ దారుణ కల్లోలం సృష్టించాయి. భారీ ప్రాణ ధన నష్టం జరిగింది. అప్పటినుంచి వామపక్ష ప్రభుత్వం మరింత అప్రమత్తతతో గిరిజన గిరిజనేతర ఐక్యతను కాపాడుకుంటూ వస్తున్నది. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి గిరిజన స్వయం పాలక మండళ్లను దేశంలోనే ఆదర్శంగా ఏర్పాటు చేసింది. ఈశాన్య భారతంలో త్రిపుర ఒక భిన్నమైన ఉదాహరణగా నిలవడానికి ఇదే కారణం. ఈ ప్రశాంతతనే భగం చేయడానికి సిద్ధం కావడం ప్రధాన పాలకపార్టీల దివాళాకోరుతనం.బెంగాల్‌లో రెండవసారి విజయం సాధించడం టిఎంసి పార్టీకి అధినేత మమతా బెనర్జీకి విస్తరణ దాహం పెంచింది. బిజెపి మాతృసంస్థ ఆరెస్సెస్ ప్రత్యేకంగా కొందరిని ఈ రాష్ట్రానికి కేటాయించి పంపించింది.తమకు అలవాటైన సైనిక విద్యల శిక్షణ నిస్తూ వారు స్థానికంగా వున్న మతసామరస్య వాతావరణం దెబ్బ తినడానికి ఉద్రిక్తత పెరగడానికి కారకులవుతున్నారు. అధికారంలోకి వచ్చాక మరీ చెలరేగిపోయారు. ఇటీవలనే మాజీ ముఖ్యమంత్రి మాణిక్‌సర్కార్ హైదరాబాద్ పర్యటన సందర్భంలో రాబోయే ఎన్నికల పరిస్థితిని గురించి ఈ వ్యాసకర్త ప్రశ్నించినపుడు ఎన్నికలలో ప్రజలను ఓటు వేయనిస్తే గెలుస్తామని ఒక్క ముక్కలో జవాబిచ్చారు. అంటే ఇప్పుడు ఎన్నికలు జరిగే ఇతర రాష్ట్రాలకూ త్రిపుర పరిస్థితికి పోలికే లేదు. అందుకే డెబ్బై ఏళు పైబడిన వయసులోనూ మాణిక్ సర్కార్ స్వయంగా దాడులకు గురైన ప్రాంతాలలో పర్యటిస్తూ బాధిత కార్యకర్తల కుటుంబాల కూ సిపిఎం మద్దతుదారులకు భరోసా కల్పించేందుకు కృషి చేయవలసి వచ్చింది.

**ఎన్నికల దృశ్యం, సర్దుబాట్లు**

2018 ఎన్నికల్లో ఇక్కడ వామపక్షాలు ఓడిపోయినా ఓటింగు శాతం కాపాడుకున్నాయి. సిపిఎం 14 స్థానాలు తెచ్చుకోగా...కాంగ్రెస్ 1, తృణమూల్ సున్నా దగ్గరే ఆగిపోయాయి. త్రిపురలో ఇప్పటికీ సిపిఎం పెద్దశక్తిగా వుంది. మాణిక్ సర్కార్ పట్ల ప్రజాభిమానం వుంది. నిరుద్యోగం, పనుల లేమి, ధరల పెరుగుదల అసలే వెనకబడిన రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నది. పైగా హత్యలు, దాడులు, విధ్వంసాలపై 700 పైగా కేసులు నమోదు కావడం పరిస్థితిని తెల్పుతుంది. బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ ట్రబుల్ ఇంజన్‌గా మారింది. బిజెపిని గద్దె దింపాలంటే ప్రతిపక్షాల మధ్య అవగాహన తప్పనిసరి అని కాంగ్రెస్ గుర్తించాల్సి వచ్చింది. రాష్ట్ర వ్యవహారాల పరిశీలకుడైన అజరు వర్మ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి చర్చలు జరిపి ఆ మేరకు అవగాహన ప్రకటించారు. ఫ్రంట్ 47 చోట్ల, కాంగ్రెస్ 13 చోట్ల పోటీ చేయాలని నిర్ణయానికి వచ్చాయి, అయితే కాంగ్రెస్ అభ్యర్థులు 17 చోట్ల పోటీ పెట్టడంతో సమస్య ఎదురైంది. వామపక్ష ఫ్రంట్‌లో సిపిఎం 43, భాగస్వాములుగా వున్న సిపిఐ, ఆరెస్పీ, ఫార్వర్డ్‌బ్లాక్‌లు తలొకటి చొప్పున పోటీ చేస్తున్నాయి. ఒక స్థానంలో పౌరహక్కుల కార్యకర్త, స్వతంత్ర అభ్యర్థికి మద్దతునిస్తున్నాయి. 24 మంది కొత్త అభ్యర్థులు వామపక్షాల తరపున రంగంలో వున్నారు. అయినా ఇరు పక్షాలూ చివరకు ఒప్పందం కుదురుతుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. బిజెపి ఇప్పుడుకూడా గిరిజన ప్రాంతాలలో విచ్ఛిన్నకర శక్తులపైన ఆశపెట్టుకున్నది. గతంలో అక్కడి 18 స్థానాల్లో బిజెపి 16 తెచ్చుకుంటే ఒకటి సిపిఎంకు దక్కింది. తర్వాత ఐపిటిఎఫ్ దూరమైనా ఈ ఏడాది మొదట్లో మృతి చెందిన ఆ పార్టీ వ్యవస్థాపకుడు ఎన్.సి.దేవ్ వర్మకు మరణానంతరం పద్మశ్రీ ప్రకటించి, మళ్లీ ఆ పార్టీని చేరువ చేసుకుంది. అప్పట్లో ఎనిమిది పోటీ చేసిన ఐపిటిఎఫ్‌కు ఇప్పుడు అయిదే కేటాయించింది. ఈ ఇరువురికీ కలసి 2018 ఎన్నికల్లో 33 చోట్ల యాభై శాతం పైన ఓట్లు పడ్డాయి గనక తమకు మేలు జరుగుతుందని బిజెపి వర్గాలు వాదిస్తున్నాయి. కానీ కాంగ్రెస్‌తో అవగాహన వల్ల ఈ పరిస్థితి మారుతుందన్నది విశ్లేషకుల మాట.

**వామపక్షాల ప్రణాళిక**

అయిదేళ్ల ప్రజావ్యతిరేక పాలన కారణంగానూ బిజెపి వ్యతిరేక ఓట్ల చీలిక నివారణ ఫలితంగానూ తాము బిజెపిని ఓడిస్తామని వామపక్షాలు, కాంగ్రెస్ చెబుతున్నాయి. సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరితో సహా సిపిఎం నాయకులు విస్తృతంగా పర్యటిస్తున్నారు. వామపక్ష ఫ్రంట్ ప్రణాళిక కూడా విడుదల చేసింది. అయిదేళ్లలో 2.5 లక్షల మందికి ఉద్యోగాలు, సిపిఎస్ రద్దు, కుటుంబానికి యాభై యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్, భూమి లేని పేదలకు భూవసతి కల్పిస్తామనీ, కొత్తగా విద్యాసంస్థల ప్రైవేటీకరణ ఆపుతామనీ వాగ్దానం చేసింది. బిజెపి హయాంలో ఉద్యోగాలు కోల్పోయిన వారిని తిరిగి తీసుకుంటామనీ. రాజ్యాంగ సవరణకోసం పోరాడ్డం ద్వారా గిరిజన స్వయంపాలక మండళ్లకు అత్యధిక అధికారాలు సాధిస్తామని ప్రకటించారు. ప్రజాస్వామ్య హక్కుల పునరుద్ధరణ, మీడియాకు రక్షణ, లౌకిక విలువలకు నిబద్ధత కూడా ప్రణాళిక ప్రముఖంగా ప్రస్తావించింది. త్రిపురలో బిజెపి ప్రభుత్వం పెంచిన విద్వేషం, విధ్వంసకాండలకు స్వస్తి చెప్పడానికే తాము అవగాహనకు వచ్చామని సిపిఎం కార్యదర్శి జితేంద్ర చౌదరి, పిసిసి అధ్యక్షుడు వీర్‌జిత్ సిన్హా ఒక ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ఇరుగు పొరుగు ఇళ్లలో వారికి విభేదాలున్నా ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే ఉభయులకూ ముప్పు గనక తాము అవగాహన కుదర్చుకున్నామని ఉభయ పార్టీల నేతలు ప్రకటించారు. సోమవారం ఉపసంహరణలకు చివరి రోజు గనక ఆ తర్వాతనే తుది చిత్రం అర్థమవుతుంది. ఏమైనా హోరాహోరీ పోటీ అనివార్యం. మార్చి రెండున ఫలితాలు వెలువడతాయి.

# ముఖచిత్రం

అతడు చిత్రం గీయటం మొదలెట్టాడు
వొక తెల్లని కాన్వాస్ పైన.

యుగయుగాల్నించీ రాజుకుంటోన్న
రాజ్యాల్నీ,
రాజ్య సరిహద్దుల్నీ,
భీకర యుద్ధ సన్నివేశాల్నీ,
మృత్యులోయల్లో వున్న అమోఘమైన
పర్వతాల్నీ,

యెరుపునీ, నౌకల్నీ, ద్వీపాల్నీ,
చిట్టి చేపల్ని మింగేసిన తిమింగాల్నీ,
చీకటికి, మృత్యువుకీ హామీనిచ్చే నక్షత్రాల్నీ,
నలుపు రంగు తోడేల్నీ,
యెరుపు రంగు సింహాల్నీ,
గుర్రాల్నీ, గుర్రపు డెక్కల్లాంటి గ్రంథాల్నీ,
అడవుల్నీ, మనుష్యుల్నీ,
మనుష్యులు తవ్వుకున్న లోయల్నీ,
ఫకీరుల్నీ,
యింద్రధనుస్సులోని రంగుల్నీ,
యోధుల్నీ, సాధువుల్నీ,
పసి పాపల్నీ, నలుపులాంటి పాపాల్నీ,
అంతా అందంగా
చిత్రించేసి విశ్రమించాడు.

తను చనిపోయే కొద్ది క్షణాల ముందు,
తన చిత్రాన్ని చూసుకున్నాడు.

అస్తవ్యస్తమైన గీతలూ,
రంగుల్లో వున్న ఆ చిత్రం,
మనిషి ముఖాన్ని పోలి వుంది.

– శ్రీధర్ చందుపట్ల



## రాజుకి మాతృవియోగం



జి.కొండూరు:ఫిబ్రవరి 06:(ప్రజాపాలన న్యూస్):ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి మిక్కిలి రాజు మాతృమూర్తి మరియమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఈ తరుణంలో సోమవారం మరియమ్మ అకాల మరణం చెందటంతో, బంధుమిత్రుల్లో, కుటుంబ సభ్యుల్లో,కొండపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.మరియమ్మకు ఇద్దరు కుమార్తెలు,ఇద్దరు కుమారులు కలరు. ప్రతినిత్యం మరియమ్మ దైవ ప్రార్ధనలు చేస్తూ,ప్రతి ఒక్కరితో కలిసి-మెలిసి ఉంటూ, మంచి మనిషిగా సంఘస్తుల అందరి హృదయాలను,గెలుపొంది సంఘస్తురాలుగా పేరు గడించింది.ఈ సంఘస్తులు ఫాదర్,కుటుంబ సభ్యులు ఆమె ఆత్మ శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్ధన చేశారు.పలువురు సంఘస్తులు రాజు కుటుంబానికి,ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఎమ్మెల్యే వసంత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నల్లమోతు మధుబాబు పై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలి: వైకాపా నేతలు డిమాండ్





జి.కొండూరు:ఫిబ్రవరి 06: (ప్రజాపాలన న్యూస్): మైలవరం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలంకు చెందిన నల్లమోతు మధుబాబు అనే వ్యక్తి ఆదివారం మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ పై అన్యాయంగా అనుచిత వ్యాఖ్యలు చేయడంపై మైలవరం నియోజకవర్గ వైకాపా నేతలు,పలువురు కార్యకర్తలు సోమవారం మైలవరం పోలీస్ స్టేషన్ లో ఎస్సై.రాంబాబుకు ఫిర్యాదు చేశారు.అలాగే జి.కొండూరు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,వైకాపా మండల పార్టీ అధ్యక్షులు నెల్లూరి లీలా శ్రీనివాస్,కేడిసిసి బ్యాంకు డైరెక్టర్ గుమ్మడపు రవీంద్ర రాణా బాబు,మాజీ జడ్పీటీసీ కాజా బ్రహ్మయ్య,జి.కొండూరు ఎంపీటీసీ వేములకొండ సాంబయ్య,కవులూరు ఎంపీటీసీ డోలా మధు,సున్నంపాడు గ్రామ సర్పంచ్ దేశం సుధాకర్ రెడ్డి,చెవుటూరు ఎంపీటీసీ పుప్పల సుబ్బారావు,పలువురు గ్రామ సర్పంచులు,పలువురు కార్యకర్తలు తదితరులు కలిసి నల్లమోతు మధుబాబు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అనుచితి వ్యాఖ్యలు చేయడవే గాక,అనభ్యకరంగా దూషించడంపై,వెంటనే మధుబాబు పై,చట్ట రీత్యా తగు చర్యలు తీసుకోవాలని,జి.కొండూరు ఎస్సై ధర్మరాజును కోరుతూ ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై ధర్మరాజు మాట్లాడుతూ తగు విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని వైకాపా నేతలకు హామీ ఇచ్చారు.

## పల్లె రాజకీయ ముఖచిత్రంలో కన్వీనర్లే కీలకం



సత్తెనపల్లి: పజాపాలన గృహసారథులు, కన్వీనర్ల శిక్షణ కార్యక్రమాల్లో సత్తెనపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందు వరసలో ఉందని, పల్లె రాజకీయముఖ చిత్రంలో గృహసారధులు, కన్వీనర్లే కీలకమని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. సోమవారం నియోజకవర్గ కార్యాలయంలో నకరికల్లు మండల గృహసారధులు, కన్వీనర్ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వారసుడికి తెలుగులో మాట్లాడటమే రావటం లేదని, ప్రశాంతత అనే పదాన్ని ప్రశాంతి అత్తని మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి వాళ్ళందరూ నన్ను విమర్శిస్తున్నారని, ఎంతమంది , ఎన్ని పార్టీల వారు నన్ను టార్గెట్ చేసినా ఐ డోంట్ కేర్ అన్నారు. మహానేత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి వెంట 1600 కిలోమీటర్లునడిచానని, జగన్ మోహనరెడ్డి పార్టీ పెట్టినప్పటి నుంచి ఆయన వెన్నంటే ఉన్నానని స్పష్టం చేశారు. పార్టీ ఆదేశించిన, సామాజిక ప్రజా చైతన్య కార్యక్రమాల్లోనూ నియోజకవర్గం జిల్లాలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఏ పార్టీకి లేనంత పటిష్టమైన వ్యవస్థ మనకు ఉందని, మీరందరూ కష్టపడి పనిచేస్తే రానున్న ఎన్నికల్లో మనకు అధికారం సునాయాసమేనన్నారు. వైఎస్సార్ సీపీది సుదీర్ఘమైన ప్రయాణం అన్నారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత ఇంత పారదర్శకంగా, ఇంత పెద్ద స్థాయిలో సంక్షేమం ఏ ప్రభుత్వం అమలు చేయలేదని వివరించారు. ఏ పార్టీకి, ఏ గుర్తుకు ఓటు వేసినా వివక్షత లేకుండా సంక్షేమం పారదర్శకంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డికే దక్కిందన్నారు.పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డా.గీతా హసంతి మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు ఈ ప్రభుత్వం నిదర్శనమన్నారు .నియామక పదవుల్లోనూ అత్యధిక శాతం మంది మహిళలు ఉండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ భవనం రాఘవ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు జె హరీష్, మండల ఇన్చార్జ్ మేడం ప్రవీణ్ రెడ్డి, దూదేకుల ఆదం భాష, పలు గ్రామాల సర్పంచులు,నాయకులు, తదితరులున్నారు.

# ప్రతి ఒక్కరూ క్రీడారంగంలో ఉన్నతంగా రాణించాలి

### ఆర్పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్-5 ప్రారంభోత్సవంలో సినీ నటుడు ఆలీ పిలుపు




రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: ప్రతి ఒక్కరూ విద్యతోపాటు, క్రీడారంగంలోనూ ఉన్నతంగా రాణించడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఆస్కారం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు, సినీ నటుడు అలీ అన్నారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో సోమవారం రాజమహేంద్రవరం ప్రీమియర్ లీగ్(ఆర్పిఎల్) సీజన్%--%5 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆలీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలీ మాట్లాడుతూ ఐపీఎల్కు ఏమాత్రం తగ్గకుండా ఆర్ పి ఎల్ ను నిరాటంకంగా కొనసాగిస్తున్న మాజీ కార్పొరేటర్, ఆర్పిఎల్ క్రికెట్ టోర్నమెంటు ఛైర్మన్ అజ్జరపు వాసు, ఆయన మిత్రబృందాన్ని ఆయన అభినందించారు. ఆర్ట్స్ కళాశాల మైదానానికి ఎంతో ఘన చరిత్ర ఉందని, ఇక్కడ నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించిన వారు ఎందరో ఉన్నత శిఖరాలను అధిరోహించారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే ఆర్పిఎల్ ఆడిన ఇద్దరు క్రీడాకారులు ఐపీఎల్కు ఎంపిక అయ్యి ఆడటం అభినందనీయమని అన్నారు. ఆర్పిఎల్, ఐపీఎల్ నుంచి ఇంటర్నేషనల్ స్థాయికి ఎదిగేందుకు అవకాశం ఉందని, ఆ అవకాశం కల్పిస్తున్న అజ్జరపు వాసు అభినందనీయుడని కొనియాడారు. సొమ్ములు లేకపోయినా మిత్రులను సంపాదించుకున్న అజ్జరపు వాసు సేవా కార్యక్రమాల నిర్వాహణలో చూపిస్తున్న చొరవ ఆదర్శనీయ మన్నారు. రాజమహేంద్రవరం నగరానికి చెందిన ఒక బాక్సింగ్ క్రీడాకారిణికి ఇతర మిత్రుల సహకారంతో ప్రోత్సాహాన్ని అందించామని, ఆమె నేసనల్ స్థాయిలో ఉన్నతంగా రాణించిందని, ప్రస్తుతం ఇంటర్నేషనల్ స్థాయిలో ఆడేందుకు కెనడాలో శిక్షణ తీసుకుంటుందని ఆయన గుర్తు చేశారు. ఆర్పిఎల్ లో పాల్గొంటున్న క్రీడాకారులంతా ఉత్తమ ప్రతిభను చాటుకుని రాణించాలని ఆయన ఆకాంక్షించారు. రాజమహేంద్ర వరం నగర చరిత్రలో ఆర్పిఎల్కు సుస్థిరమైన గుర్తింపు ఉంటుందని నిరూపించేలా టోర్నమెంటును నిర్వహించడం అభినందనీయ మని మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశరావు అన్నారు. పవనిమిది రాష్ట్రాల నుంచి 28 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నమెంటు ఐపీఎల్కు ధీటుగా జరగడం రాజమహేంద్రవరం నగరానికే గర్వకారణమన్నారు. యువతను క్రీడల ద్వారా ప్రోత్సహించే లక్ష్యంతో మిత్రబృందం సహాకారంతో ముందుకు అడుగులు వేస్తున్న అజ్జరపు వానుకు అందరి సహాకారం ఉండాలని అన్నారు. ఏ కార్యక్రమం నిర్వహించినా అజ్జరపు వాసు వినూత్నమైన ఆలోచనలతో చేస్తారని రుడా ఛైర్పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి అన్నారు. ఐపీఎల్కు ధీటుగా ఆర్పీఎల్ను గత ఐదు సీజన్లగా నిర్వహించడం ఆశామాషి వ్యవహారం కాదని, అజ్జరపు వాసు చేపట్టే కార్యక్రమాలను తన సంపూర్ణమైన సహాకారాన్ని అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు. పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పంతం కొండలరావు మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఆర్పీఎల్ను నిర్వహిస్తున్న అజ్జరపు వాసుకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. రాజమహేంద్రవరం నగర బిడ్డ ఆలీ మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన ఆలీకి నభూతో..నభవిష్యత్ అన్న రీతిలో పౌర సన్మానం చేసుకుందామని, అందుకు అందరితో చర్చించి కార్యచరణను రూపొందిస్తామని చెప్పారు. అజ్జరపు వాసు వద్ద క్యాష్ లేకపోయినా మాస్ ఉందని, అందుకే ఆయన ఏ కార్యక్రమం తలపెట్టిన విజయవంతం అవుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నక్కా శ్రీనగేష్ అన్నారు. రాజమండ్రి బిడ్డ ఆలీ చట్టసభల్లో అడుగుపెట్టాలనే స్థానిక ప్రజల ఆకాంక్ష భవిష్యత్లో నెరవేరాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు శివకుమార్ ఇంతటి మెగా ఈవెంట్ను నిర్వహిస్తున్న అజ్జరపు వాసు, కుంచె శేఖర్లను ఆయన అభినందించారు. అనంతరం ప్రారంభ మ్యాచ్ రాయల్ యున్కెటెడ్ క్రికెట్ క్లబ్ వర్సస్ కేసీసీ సురేష్ వారియర్స్ జట్లు మధ్య జరిగే పోటీకి ఆలీ టాస్ వేసి పోటీని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. అంతకుముందుగా మంజీరా నుంచి భారీ స్కూటర్ ర్యాలీ నడుమ ఆలీ ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకున్నారు. స్వర్ణాంధ్ర నిర్వాహకులు లైన్స్ డాక్టర్ గుబ్బల రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైకాపా రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ కో%--%ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, డాక్టర్ రౌతు పార్థసారధి, డాక్టర్ కృష్ణారావు, టోర్నమెంటుకు స్పాన్సర్షిప్ చేస్తున్న ప్రముఖులు పాల్గొని టోర్నమెంటు విజయవంతం కావాలని, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

## స్పందన 231 అర్జీ లను స్వీకరించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



అమలాపురం పిబ్రవరి 06ప్రజాపాలన ప్రతినిధి. :జిల్లాస్థాయి అధికారులు వారి సిబ్బంది గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా ముఖ ఆధారిత హాజరు సెల్ ఫోన్ ద్వారా వేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఈరోజు సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు స్పందన హాల్లోప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక నిర్వహించారు. జిల్లాస్థాయి స్పందన వినతుల స్వీకరణ కార్య క్రమంలో అర్జీదారుల నుండి సుమారు 231 అర్జీలను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబులు అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల నుండి అందిన అర్జీలపై క్రియాత్మకంగా స్పందించి తగు పరి ష్కార మార్గాలు సకాలంలో చూపా లని తెలిపారు. గడువు దాటిన అర్జీలు, ఒకసారి ఒక అంశంపై దాఖలు కాబడిన అర్జీ మరల పునరావతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి అర్జీని నిబంధనల మేరకు స్పందన వెబ్సైట్లో ఫోటోలతో సహా అప్లోడ్ చేయాలని అర్జీలపై క్షేత్రస్థాయి విచారణ సమయంలో కూడా ఫోటోలు తీసి అప్లోడ్ చేయా లన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగు లు, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల కొరకు ప్రవేశపెట్టిన ముఖ ఆధారిత హాజరును ఉదయం సాయంత్రం నిర్దేశిత సమయాలలో హాజరును తప్పనిసరిగా వేయాలని సూచించారు. ముఖ ఆధారిత హాజరు అమలు తీరుపై ఆయన జిల్లా అధికారులతో సమీక్షించారు ఐ పోలవరం మండలం ముమ్మిడివరం గ్రామానికి చెందిన దూనబోయిన శేషారావు అనే దివ్యాంగుడు ట్రై సైకిల్ ఇప్పించాలని జిల్లా కలెక్టర్ వారిన్ని అభ్యర్థించగా, ట్రై సైకిల్ ను విభిన్న ప్రతిభావంతులు వయోవృ ద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ఉచి తంగా అందించారు. కాకినాడ కేంద్రంగా నిర్వహించిన రెవెన్యూ శాఖ క్రికెట్ పోటీలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కెప్టెన్ హరి సారధ్యంలోని టీం విన్నర్ గా నిలవడంతో ఈ టీం సాధించిన కప్పును సోమవారం జిల్లా కలెక్టర్ వారు తమ ఛాంబర్ నందు గెలుపొందిన టీం సభ్యులకు అందించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర వారు కూడా రెవెన్యూ టీం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ వెంకటేశ్వర్లు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ టి వెంకటేశ్వర్లు డిసి హెచ్ఎస్ పద్మశ్రీ రాణి పంచాయితీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగాల ఎస్ ఈలు చంటిబాబు, కృష్ణారెడ్డి, గృహ నిర్మాణ సంస్థ పిడి ఏం బాబురావు డిఎస్ఓ ఎ.పాపా రావు, డిఎం సివిల్ సప్లయిస్ కె తులసి, డిపిఓ వి కృష్ణకుమారి డిఆర్డిఏ పిడి వి శివశంకర్ ప్రసాద్ ఏపీ డి ఎం ఎం జలాని, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. లక్ష్మీ నారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి కె నాగేశ్వర రావు, పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ ఏ జైపాల్ డ్వామా పిడి ఎస్ మధుసూదన్, మత్స్యశాఖ జేడీ షేక్ లాల్ మహమ్మద్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ నాగలక్ష్మి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి భీమేశ్వరరావు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గవర్నర్ పేటలో అట్టహాసంగా గడప గడపకు మన ప్రభుత్వం 150 రోజుల విజయోత్సవ వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్న పార్టీ శ్రేణులు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడున్నరేళ్ల సంక్షేమ, అభివృద్ధి పాలనకు చంద్రబాబు 14 ఏళ్ల అనుభవం ఏమాత్రం సాటిరాదని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం 150 రోజుల విజయోత్సవ వేడుకలు గవర్నర్ పేటలోని స్వాతంత్ర సమరయోధుల భవనంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైఎస్సార్ సీపీ డివిజన్ ఇంఛార్జి ఆత్మకూరు సుబ్బారావు, కోఆర్డినేటర్ ఒగ్గు విక్కీతో కలిసి మల్లాది విష్ణు పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. తొలుత 98వ సచివాలయ పరిధిలోని రాజగోపాలచారి వీధి, అలీబేగ్ వీధి, డి.టి.రావు వీధి, మేరీ వీధి, క్యానం వారి వీధి, కాజా పున్నయ్య వీధి, మసీదు వీధి, అట్టారత్తయ్యవీధి, గోపువారి వీధి, గూడవల్లి వారి వీధి, బందర్ రోడ్డు, గోపాలరెడ్డి రోడ్డులలో అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా పర్యటించి 307 గడపలను సందర్శించారు. ప్రజల యోగక్షేమాలపైనే అనుక్షణం దృష్టి సారిస్తూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. గవర్నర్ పేట అంటేనే వ్యాపార సముదాయాలకు కేంద్ర బిందువని అటువంటి ప్రాంత అభివృద్ధిని గత తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మల్లాది విష్ణు అన్నారు. కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కనీవినీ ఎరుగని రీతిలో ప్రాంత రూపురేఖలు మార్చడం జరిగిందన్నారు. అలాగే టీడీపీ కార్పొరేటర్లు ఉన్న ప్రతిఒక్క డివిజన్ ను మూడున్నరేళ్లలో అభివృద్ధికి కేరాఫ్ గా మార్చామని వైఎస్సార్ సీపీ అభ్యర్థులను ఎందుకు గెలిపించుకోలేకపోయామనే భావన ప్రజలలో స్పష్టంగా కనిపించిందన్నారు.కార్యక్రమంలో డీఈలు గురునాథం, రామకృష్ణ, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, సీడీఓ జగదీశ్వరి, నాయకులు వెన్నం రత్నారావు, చల్లా సుధాకర్, పసుమర్తి రాజేష్, సీతాదేవి, కొల్లిపర శ్రీను, వడ్డీ వాసు, యర్రంశెట్టి అంజిబాబు, సీతాదేవి, చాందిని, ఇతర నాయకులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 7వ ఖురాన్ కంఠస్త పోటీలు



గుంటూరు ఫిబ్రవరి 5 ప్రజా పాలన ప్రతినిధి: గుంటూరు పట్టణంలో .ఆదివారం రాత్రి పాత బస్టాండ్ వద్ద గల మోహమ్మదియన్ స్కూల్ లో మజిలీ సుల్ ఉలమా వారి ఆధ్వర్యంలో జరిగిన 7వ ఖురాన్ కంఠస్త పోటీల్లో విజేతలకు గుంటూర్ను తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా , పాల్గొని పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ముస్లింలు పవిత్ర గ్రంథమైన ఖురాన్ ని అందరూ కంఠస్థ పెట్టాలని ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులను కోరారు . ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఇదేం కర్మ మన రాష్ట్రానికి..



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు అసమర్థతపై గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం స్థానిక 9వ వార్డులో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చింది ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేకత నినాదాలు పై అవగాహన కల్పించారు అనంతరం మాజీ ఎమ్మెల్యే రాగి మాట్లాడుతూ రాష్ట్రంలో సామాన్యుడు బతకలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు నిత్యవసర వస్తువులు ధరలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయని అన్నారు 20 ఏళ్ళు గుడివాడ నియోజకవర్గానికి ఎమ్మెల్యే కొడాలి నాని చేసింది ఏమీ లేదు అన్నారు ఎమ్మెల్యే కొడాలి నాని సాగనంపకపోతే గుడివాడ నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా నష్టపోతారన్నారు తెలుగుదేశం పార్టీ హయాంలో టిడ్కో గృహాలను అర్హులైన పేదలకు కేటాయించమన్నారు 95% గృహాల నిర్మాణంలో కూడా పూర్తి చేసే నన్నారు గత నాలుగేళ్లుగా మిగతా ఐదు శాతం పనులు కూడా పూర్తి చేయలేకపోయారు సముదాయం సమయంలో సహకరించిన స్థలాలను మేరకు చేసినందుకు రూపాయలు కోట్లు దోచుకున్నారు గుడివాడ నియోజకవర్గం ప్రజలు అన్ని విధాలా నష్టపోతారని తెలిపారు ఇప్పటికైనా కళ్ళు తెరవకపోతే భవిష్యత్ కూడా ఉండదని హెచ్చరించారు. ప్రజలంతా సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలి కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే రావి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు నల్లగుంట్ల స్వామి దాసు,టిడిపి పట్నం అధ్యక్షుడు దింట్యాల్ రాంబాబు మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి పట్టణ పరిధిలోని టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## జగనన్న కాలనీల్లో మౌలిక సౌకర్యాలు కల్పన వేగవంతం



అవనిగడ్డ, ప్రజా పాలన ప్రతినిధి: జగనన్న కాలనీల్లో రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సౌకర్యాలు కల్పన వేగవంతం చేసినట్లు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. చల్లపల్లి జగనన్న కాలనీ విద్యుదీకరణ పనులు పూర్తి కాగా గృహాలకు విద్యుత్తు సరఫరా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, వైసీపీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కాలనీలో రూ.1.37 కోట్లతో 250 విద్యుత్ స్తంభాలు ఏడు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి 975 ప్లాట్లకు విద్యుత్తు కనెక్షన్లు ఉచితంగా ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈఈ పులి శివనాగేశ్వరరావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## తెదేపా సమన్వయ కమిటీ సమావేశం



నరసాపురం, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి)నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం సోమవారం పార్టీ నియోజవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ సమావేశంలో శాసనమండలి మాజీ చైర్మన్, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమిష్టికృషితో ప్రజలలో పార్టీ బలంగా పుంజుకుందని కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇదేంఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో 20 నియోజకవర్గాలలో నరసాపురం నియోజకవర్గం ఒకటిగా నిలవడంపై పార్టీ ఇంచార్జ్ రామరాజును సమన్వయ కమిటీ సభ్యులు అభినందించారు. రాష్ట్రంలో నేడు తెలుగుదేశం పార్టీ ఇతర పార్టీలకంటే బలంగా ఉండి తన పూర్వ వైభవాన్ని సాధించుకునే దిశగా దూసుకెళ్తున్న తరుణంలో పార్టీ నాయకులందరూ సమిష్టిగా పార్టీ విజయమే ధ్యేయంగా పనిచేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. పార్టీని బలహీనపరిచే, నాయకులు, కార్యకర్తల మధ్య ఐక్యతకు విఘాతం కలిగించే వారిపై పార్టీపరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ, మండల అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, వాతాడి ఉమా మహేశ్వర రావు, మొగల్తూరు మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, కౌన్సిలర్ పాలూరి బాబ్జి, పార్టీ సీనియర్ నాయకులు ఉప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కత్తిమండ ముత్యాలరావు, సర్పంచ్ సంధి నరసింహారావు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గత మూడు నెలలుగా మంచినీటి కొరతతో ఇక్కట్లు



కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం: కోడూరు మండలం రామకృష్ణాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఇరాలి గ్రామానికి మంచినీటి కొరత.. గత మూడు నెలలుగా మంచినీటి కొరతతో ఇక్కట్లు.. నాగాయలంక మండలం పాత ఉపకాలి గ్రామంలోని మంచినీటి పైప్ లైన్ డ్యామేజ్ కావడంతో రహదారి పై వృధా అవుతున్న మంచినీరు.. ఇరాలి, రామకృష్ణాపురం, బసవన్న పాలెం, ఊటగుండం గ్రామాలకు త్రాగునీరు సరఫరా నాగాయలంక మండలం కమ్మనమోల గ్రామం నుండి దిగువ ప్రాంతాలకు సరఫరా అవుతుందని అక్కడ పైప్ లైన్ లీక్ అవడంతో గత మూడు నెలలుగా ఇబ్బందులకు గురి అవుతున్నా పట్టించుకునే నాధుడే లేడు అని ఇప్పుడు ఇలా ఉండగా వచ్చేది వేసవికాలం అని ఆందోళనలో ఇరాలి గ్రామస్తులు..

## ఎస్సై రామకృష్ణ కుమారుడి జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు




చందర్లపాడు ఫిబ్రవరి 6 ప్రజా పాలన: మండలంలోని పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న జి రా మకృష్ణ కుమారుని జన్మదిన సందర్భంగా తునికి పా టి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వేడు క ల్లో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహ న్ రావు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి,శుభాకాం క్షలు తెలిపారుఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## చంద్రబాబు ప్రభుత్వంలోనే మహిళల అభివృద్ధి




భీమవరం, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉండి, భీమవరం నియోజకవర్గాల మహిళా జాగృతి సమావేశాన్ని సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా తెదేపా అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. రాష్ట్రంలో మహిళల అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు ప్రభుత్వ హయాంలోనే జరిగిందని తెలిపారు. జిల్లా తెదేపా మహిళా అధ్యక్షురాలు, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలోని తెదేపా ప్రభుత్వ హయాంలో మహిళలకు దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లను ఇచ్చారని డ్వాక్రా సంఘాల ద్వారా స్వయంగా వ్యాపార కుటీర పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా మహిళలు అభివృద్ధి చెందారని అన్నారు. జగన్ అబద్ధపు నవరత్నాలతో రాష్ట్రంలో మహిళలను మోసం చేశారని డాక్టర్ రాజలక్ష్మి విమర్శించారు. మహిళా జాగృతి సభ్యురాలు, ఎన్నారై కృష్ణప్రియ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్ మహిళలను అమ్మఒడి, నాన్న బుడ్డిలతో మోసం చేస్తున్నారని అన్నారు. మహిళా జాగృతి సభ్యురాలు బాపట్ల విజేత మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి పాటుపడింది తెలుగుదేశం పార్టీయేనని ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో మహిళలకు ప్రాణ, మాన రక్షణ కరువైందని విమర్శించారు మహిళలకు రక్షణ కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అందుకు ప్రతిఒక్క మహిళ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి డ్వాక్రా సంఘాల రాష్ట్ర ప్రధానకార్యదర్శి మెరగాని నారాయణమ్మ, ఉండి నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కన్నెగంటి రూత్ కళ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సయ్యద్ నసీమా బేగం, భీమవరం పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎండి షబీనా, మాజీ కౌన్సిలర్లు పైల ఉమామహేశ్వరి, గొంతెన వెంకటరమణ, దొంగపిండి సర్పంచ్ బొడ్డు రేవతి, భీమవరం నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు బి.పద్మ, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పలపాటి లక్ష్మి, నేతల బేబీ, రొంగల కృష్ణవేణి, ఎస్.కె ఫాతిమా, వేమన ఝాన్సీరాణి, ఉండి, భీమవరం నియోజకవర్గాల మహిళ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు అన్యాయంగా తన దుకాణాన్ని తొలగించారని ఎలుకల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం



పల్నాడు జిల్లా నరసరావుపేట ఫిబ్రవరి 6 (ప్రజా పాలన ప్రతినిధి): తమ దుకాణాన్ని వైసీపీ నాయకులు అన్యాయంగా తొలగించారని షేక్ రహ్మాన్ అనే బాధితుడు కలెక్టర్ కార్యాలయం ఎదురు ఎలుకల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద షేక్ రెహమాన్ అని ముస్లిం ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు అక్కడే ఉన్న నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు తక్షణమే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా ఆర్టీసీ బస్టాండ్ దగ్గర దుకాణం పెట్టుకొని జీవిస్తున్నామని బ్రహ్మానంద రెడ్డి టైం దగ్గర నుండి అక్కడే నివాసం ఉంటున్నామని వ్యాపారం చేసుకుంటున్నామని అన్నారు ఇటీవల కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఖాదర్ బాషా , వైన్ షాపు యజమాని కోటిరెడ్డి తన దుకాణం తొలగింపు కారణమని ఆరోపిస్తూ కలెక్టర్ కార్యాలయం ముందు ఆత్మహత్య ప్రయత్నం చేశాడు ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ బాధితులకు అండగా ఉంటానని ప్రభుత్వ వెంటనే కలుగజేసుకొని బాధితులకు న్యాయం చేయాలని అన్నారు గత 60 సంవత్సరాలుగా అక్కడే షాపులు పెట్టుకొని జీవించే కుటుంబాలను తొలగించి ప్రైవేటు వ్యక్తులకి ఇవ్వడం అన్యాయమని అన్నారు బాధితుడు రెహమాన్ కు న్యాయం చేయాలని ఈ విషయమే కలెక్టర్ దిష్టి కూడా తీసుకొచ్చినట్లు తెలిపారు. నరసరావుపేట నియోజకవర్గంలో అరాచకాలు మితిమీరిపోయాయని డాక్టర్ చదవాడ అరవింద బాబు ఘాటుగా విమర్శించారు.నరసరావుపేట రూరల్ ఎస్సై పోలీసు పోలీసు వారు పోలీసు వాహనంలో బాధితులు తీసుకొని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు.

## అంగన్వాడి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు



కంచికచర్ల ఫిబ్రవరి 6 ప్రజాపాలన ప్రతినిధి: మండలం లోని పరిటాల గ్రామంలో జల జీవన్ మిషన్ కార్యక్ర మంలో భాగంగా రూ.68 లక్షలతో చేపట్టనున్న రక్షిత మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులకు, రూ.13.5 లక్ష లతో చేపట్టనున్న అంగన్వాడీ నూతన భవన నిర్మాణ పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సోమవారం శంకుస్థాపన నిర్వహించా రుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమం త్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించిందని, అందులో భాగంగానే గ్రామాల్లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తు న్నారన్నారు, అంగన్వాడీల అభివృద్ధిపై వైయస్ జగన్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి శాశ్వత నూతన భవనా లను నిర్మించడమే కాకుండా అంగన్వాడీలను ప్రీ ప్రై మరీ పాఠశాలలుగా మార్చారన్నారు, శిశువులు మ రియు బాలింతలు, గర్భిణీల సంక్షేమానికి ఎనలేని కృ షి చేస్తున్నారని తెలిపారు, జల జీవన్ మిషన్ కా ర్యక్ర మంలో భాగంగా ప్రతి ఇంటికి ట్యాప్ ఏర్పాటు చేసి సురక్షిత మంచినీటిని అందజేసేందుకు వాటర్ లైన్ ఏర్పాటు పనులు, రక్షిత మంచినీటి ట్యాంకుల నిర్మా ణ పనులను చేపట్టడం జరిగిందన్నారు, గత ప్రభుత్వ పాలనలో గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసి గ్రామా లలో వనరులను తెలుగుదేశం నాయకుల పనిగా పె ట్టుకున్నారన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి జ్యోష్ణ, జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి, మా ర్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మార్త రజిని శ్రీనివాస్, మం డల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, గ్రామ నాయకులు చింత రవీంద్ర, నెమలిపురి గాంధీ, మాగం టి వినయ్ భూషణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జ మలయ్య, ఎమ్మార్వో రాజకుమారి, సిడిపిఓ లక్ష్మీ భా ర్గవి తదితరులు పాల్గొన్నారు

## వైయస్సార్ బీమా చెక్కులు పంపిణీ




గోకవరం ప్రజా పాలన ప్రతినిధి పిబ్రవరి 6 :రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న వైఎస్ఆర్ బీమా పథకం లబ్ధిదారులు నామినీదారుల బ్యాంక్ ఖాతాలో నేరుగా జమ చేస్తున్నారని దీనిలో భాగంగానే సోమవారం గోకవరం ఎంపీపీ కార్యాలయం నందు వైఎస్ఆర్ బీమా నామిని దారులకు మండలంలోని 15 మంది నామినీ దారులకు 15 లక్షల రూపాయలు బీమా చెక్కులను జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వరసాల కుమారి ప్రసాద్ ల చేతులు మీదుగా నామినీ దారులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ బీమా పథకం ద్వారా లబ్ధి పొందుతున్న నామినీ దారులు సొమ్ములను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు చింతల అనిల్ కుమార్ కర్రీ సురారెడ్డి సతీష్ మోహన్ ఈఓపిఆర్డి ఎం రాజేశ్వరరావు ఏవో శ్రీనివాస దొర సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే గ్రంధి




భీమవరం, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) :గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో సీఎండిఎఫ్ పథకంలో మంజూరైన నిధుల వినియోగంపై పంచాయతీరాజ్ అధికారులతో ఆయన సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎండిఎఫ్ పథకంలో రూ. 80 లక్షల నిధులు మంజూరయ్యాయని ఈ నిధులను గ్రామ సచివాలయ రూ. 20 లక్షల నిధులకు అనుసంధానం చేస్తూ గడపగడపకు మన ప్రభుత్వంలో తాను పర్యటించిన గ్రామాల ప్రజల కోరికమేరకు రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలను కల్పించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. దెయ్యాలతిప్ప, కోమటితిప్ప, దొంగపిండి, తోకలపూడి, పంజావేమవరం, నాగిడిపాలెం, వెంకటతిప్ప, యనమదుర్రు, గొల్లవానితిప్ప గ్రామాలకు ఈ నిధులను కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యం మేరకు నియోజకవర్గాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్ డిఈ జి.స్వామి నాయుడుజెఈశ్రీనివాసులు పాల్గొన్నారు.

## జోన్లతో పనిలేకుండా విద్యుత్ రాయితీ ఇవ్వాలి: ఆక్వా రైతుల వినతి



భీమవరం, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) :ఆక్వా జోన్, నాన్ జోన్ల పేరుతో ఆక్వా రైతుల విద్యుత్ సర్వీసులను విభజించి విద్యుత్ రాయితీ లేకుండా చేయడంవల్ల తామంతా తీవ్రంగా నష్టపోతున్నామని వీరవాసరం మండలానికి చెందిన ఆక్వా రైతులు సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమను ఆదుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆక్వా రైతులకు, వరిసాగు రైతులకు పూర్తిగా అండగా ఉన్నారని అన్నారు. కరోనా సమయంలో కూడా ఆక్వా రైతులను ఆదుకునే దిశగా అనేక చర్యలు తీసుకున్న ప్రభుత్వం తమదేనని గుర్తు చేశారు. ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతులకు గిట్టుబాటు ధర వచ్చేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే నని అన్నారు. విద్యుత్ రాయితీ విషయంలో ఆక్వా రైతుల ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆక్వా సంఘ రైతులు భోగి రెడ్డి శ్రీనివాస్, పంజా మాణిక్యాలరావు, గూడూరి ఓంకార్, పంజా వెంకటేశ్వరరావు, నాగబాబు, మల్లా తులసిరావు, కావలి దామోదరావు, పులగం గున్నయ్య, వన్నెంరెడ్డి సుబ్రమణ్యం, నాగరాజు గోపిరాజు, కడలి నెహ్రూ, యరక రాజు పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేద వృద్ధురాలి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



బాపట్ల జిల్లా ప్రజాపాలన ఫిబ్రవరి 6: బాపట్ల పట్టణం 3వార్డు కు చెందిన మంగ ఝాన్సీ అనే వృద్ధురాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ ఆర్థిక స్తోమత లేక వైద్యశాలలో చికిత్స అందించే సామర్థ్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతూ మృతి చెందింది. మట్టి ఖర్చులు చేయడానికి కూడా ఆర్థిక స్తోమత లేకపోవడంతో చుట్టుపక్కల వారు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులను సంప్రదించడంతో మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్గనైజేషన్ సభ్యులందరి నిర్ణయం మేరకు రూ.5వేలు సహాయం అందజేశారు. పెద్దరికంలో ఉండి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సహాయం చేసేందుకు ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ,సహకారాలతో ఎప్పుడు ముందు ఉంటామని అధ్యక్షులు బండ్రెడ్డి గోపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు షేక్ సుభాని,జంగం దాసు, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, యసం రాజారమేష్ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.



**కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం ఘంటసాల మార్కెట్ యార్డ్ చైర్మన్ వేమూరి వెంకట్రావు గారి నూతన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో అవనిగడ్డ శాసనసభ్యులు శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారి ఆధ్వర్యంలో దుస్సాల్వాలతో వేమూరి వెంకట్రావు గారిని సత్కరించిన కోడూరు మరియు నాగాయలంక నాయకులు కార్యకర్తలు**

## హాస్పటల్ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



వత్సవాయి ఫిబ్రవరి 6 ప్రజా పాలన ప్రతినిధి: మండ ల పరిధిలో ఆరోగ్య కేంద్రం నందు దాతల సహకారం తో 18 లక్షలు వ్యయంతో నిర్మించబడిన భవనం ప్రా రంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లా డుతూ మండలంలోని అన్ని వర్గాల వారికి అన్నీ ఆ రోగ్య సేవలు సకాలంలో అందించాలని అన్నారు ,ఆ రోగ్య కేంద్రం నందు గుత్తా వీరయ్య జ్ఞాపకార్థం చిరు మామిళ్ల రాంబాబు,విజయలక్ష్మి గుత్తా రంగా రావు శేషమణి సహకారంతో నేడు 18 లక్షల రూపాయల తో హాస్పటల్ నందు భవనం ఏర్పాటు చేయడం సం తోషదాయకమన్నారు,నేడు మన రాష్ట్ర ముఖ్యమం త్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మెరుగై న వైద్య సదుపాయాలు అందించాలనే సంకల్పంతో నూతన వైద్యశాలలను నిర్మించి అత్యధిక పరికరాల ను కూడా హాస్పటల్ నందు ఏర్పాటు చేస్తున్నారని తె లిపారు,రూపాయి ఖర్చు లేకుండా పేదవారికి కా ర్పొ రేట్ వైద్యం అందించడమే జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అని అన్నారు,నేడు అన్ని గ్రామాలలో,పట్టణాలలో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్మించి సిబ్బందిని ఏర్పాటు చేసి నిత్యం ప్రజలకు వైద్యాన్ని అందించే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సీతమ్మ,జడ్పిటిసి యేసుపోగు దేవమణి,ఎంపీపీ చెంబెటి వెంకటేశ్వ ర్లు,మండల పార్టీ అధ్యక్షులు గాదేల రామారావు ,నా యకులు కాటేపల్లి రవి,వడ్డే పరమయ్య,భూక్యా రా జా నాయక్,అన్నెపాక నరసింహారావు,మధుసూదన్ రెడ్డి,వివిధ గ్రామాల ముఖ్య నాయకులు డాక్టర్స్ సు ష్మ ప్రియదర్శిని,హర్షిత,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు రమా ఫౌండేషన్స్ వితరణ



నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలోని గాంధీనగర్ లో గల కాంక్రీట్ కార్మికులు, నిత్య కూలీలకు రమా ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, బియ్యం, కూరగాయలు, పండ్లు, పోషకాహారమైన డ్రైఫ్రూట్స్ సోమవారం వితరణగా అందించారు. ఈ సందర్భంగా రమా ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, ప్రముఖ సామాజికవేత్త కట్టా రమాదేవి మాట్లాడుతూ రెక్కాడితే డొక్కాడని కార్మికులకు పోషకాహారం పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉ ందన్నారు. తోటి వారికి సాయం చేయడం అందరి బాధ్యత గా గుర్తించాలి అన్నారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురు చూడడం కంటే, ఎవరికి వారు తమకు అవకాశం ఉన్నంతవరకు తోటి వారికి, సమీపములోని పేదలకు సాయం చేయడంలోనే మానవత్వం దాగి ఉ ందని అన్నారు. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని కట్టి కుదిపిన తరువాత కార్మికులు ఉపాధి అవకాశాలను పూర్తిగా కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వెసులుబాటు కలిగి ఉన్న ఆదాయ వనరుల నుండి అవకాశం మేరకు సాయం చేస్తూ దాతృత్వం చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఎదుటి వ్యక్తిలో దైవత్వాన్ని వీక్షించి, వారి ఆకలి తీర్చడం సాటివారిగా మన ధర్మం గా భావించాలన్నారు.

## జిల్లా వ్యాప్తంగా వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలి

**పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి**




పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 6 (ప్రజా పాలన ప్రతినిధి): జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చే సమస్యలను, ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆయా శాఖల అధికారుల ను ఆదేశించారు. కలెక్టరేట్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (స్పందన) కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా నలుమూల నుండి పెద్ద ఎత్తున ప్రజల తరలి వచ్చి తమ సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాల ను అందించారు. ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపి వెంటనే పరిష్కారం అయ్యేలా చూడాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం లు ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి, వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిల్లా అధికారులకు అందజేశారు. నిర్ణీత సమయంలో ప్రజా సమస్యలను పరిష్కరించేలా అధికారులంతా సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మొత్తం 212 మంది అర్జీలు దారులు తమ వినతి పత్రాలను అందించారు. స్పందన ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి తరలి వచ్చిన ప్రజలకు పల్నాడు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వాహకులు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా అధికారులు అన్న దానానికి సహకరించిన దాతల ను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు జిల్లా పర్యటన విజయవంతం చేయండి...

**టిడిపి రూరల్ నాయకులకు వాసిరెడ్డి పిలుపు..**

**ఈ నెల 15, 16 ,17, తేదీల్లో చంద్రబాబు జిల్లా పర్యటన..**



కాకినాడ రూరల్...: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడు రోజుల జిల్లా పర్యటన విజయవంతం చేయాలని కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మండల అధ్యక్షులు వాసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీని ఆశిస్తూ స్వాగతించాలని కోరారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రకు ఎటువంటి ఇబ్బందులు రానివ్వకుండా హుందాగా పాలన చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియంత పాలనకు నిదర్శనంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రకు అడుగడుగునా ఆటంకాలు కల్పించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీ బుధవారం మధురపూడి విమానాశ్రయంలో చంద్రబాబు నాయుడు కి భారీ ఎత్తున స్వాగతం పలికి జగ్గంపేట వరకు తోడ్కొని రావడం జరుగతుంది అని అన్నారు. రెండవరోజు సామర్లకోట లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించి మూడవ రోజు అనపర్తి నియోజక వర్గంలో నాయకులు ఏర్పాటు చేసిన కార్ర్యమంలో చంద్రబాబు నాయుడు పాల్గొంటారని వాసిరెడ్డి ఏసుదాసు దాసు వివరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ నాయకలు పెంకే శ్రీ నివాస్ బాబా, సీతయ్య దొర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట జాతీయ అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటన సందర్భంగా ఈనెల 15వ తేదీ కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు అధ్యక్షతన సుమారు 500 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు,, కార్యకర్తలు, అభిమానులు తనని వెళ్తున్నట్లు పెంకె శ్రీనివాస్ బాబా తెలిపారు ఈ కార్యక్రమంలో కొల్లా బత్తుల అప్పారావు, కాకర పల్లి చలపతి రావు, తుమ్మల పల్లి సత్తిబాబు, జంక్షన్ బాబ్జి, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం: తంటి కొండ తేదేపా నాయకులు



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 6 : గోకవరం మండలం తంటి కొండ గ్రామ ఎస్సీ కాలనీలో నిన్న రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆకుమూరి వెంకటేశు లు ఆకుమూరి పండు అనే రెండు కుటుంబాలు కాపురం ఉంటున్న తాటాకిళ్లు దగ్ధమైంది. 1,30,000 వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. రెండు కుటుంబాల దళితులు పూర్తిగా నిరాశ్రయులయ్యారు. విషయం తెలిసిన తంటి కొండ దేవస్థానం మాజీ చైర్మన్, తెదేపా జగ్గంపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు బదిరెడ్డి అచ్చున్న దొర,మలిరెడ్డి వెంకట శ్రీధర్( సిరి)పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వారిని అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గెడ్డం బాబు, చింతల నాగు,గండి పూడి శ్రీధర్,గ్రామ టిడిపి అధ్యక్షులు నాగం వెంకటపతి,కొత్తపల్లి షద్రక్, కొవ్వాడ పాపారావు, తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల12 న గుంటూరు నందు జరిగే బి.పి మండల్ విగ్రహ ఆవిష్కరణ, బహిరంగ సభకు విరివిగా తరలిరండి: డాక్టర్ ఆలా వేంకటేశ్వర్లు



సత్తెనపల్లి:ఈ నెల 12 న గుంటూరు నందలి గోరంట్ల సినీస్వర్ సెంటర్ నందు జరిగే మాన్య శ్రీ బి.పి మండల్ విగ్రహా ఆవిష్కరణ, తదనంతరం జరిగే బి.సి ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలనీ ప్రముఖ బి.సి నాయుకులు, విగ్రహా కమిటీ కో కన్వీనర్ డాక్టర్ ఆలా వేంకటేశ్వర్లు గారు ఉద్యోగుల, బి.సి నాయుకులను కోరారు. జిల్లా బి.సి.ఇ.ఎఫ్ నాయుకులు శ్రీ టి.మదన్ మోహన్ గారి ఆధ్వర్యంలో సభ జయప్రద చేయుటకై సమావేశం జరిగింది. ఈ సమావేశం పట్టణం లోని వివిద బి.సి సంఘాల ఉద్యోగుల, దళిత సంఘాల నాయుకులు ,బిసిఇఎఫ్ రాష్ట్ర ఆర్దిక కార్యదర్శి శ్రీ కట్టెబోయిన నరసింహారావు, బిసిఇఎఫ్ జిల్లా అధ్యక్షుడు మేకల సుబ్బారావు మాజీ మున్సిపల్ చైర గంటా రోశయ్య,రాజుపాలెం మాజీయం.పి.పి వేల్పుల వేంకటేశ్వర్లు . బి.సి నాయుకులు గుంటూరు గోవిందు, కొరబండి అంతోని,పాల్ రాజు,శివరామకృష్ణ, పరమేశ్వర రాజు,విజయకుమార్, కొండలు,పల్లవి సాంబశివరావు, మస్తాన్ రావు,కౌన్సిలర్ మాధవ్,తిరపతిరావు నాగేశ్వరరావు హాజరైనారు.

## మున్సిపల్ అధికారులు చేపట్టిన ఆక్రమణలు తొలగింపులో ఉద్రిక్తత




గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి : స్థానిక లింగవరం రోడ్ లోని ఇరిగేషన్ స్థలంలో గత పది ఏళ్లుగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదల ఇళ్ళను మున్సిపల్ అధికారులు తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఇరిగేషన్ స్థలానికి ఆనుకుని ఒక వ్యక్తికి ప్రైవేట్ స్థలం ఉండడంతో ఆ వ్యక్తి కోర్టులో కేసు వేసి కోర్ట్ ఆర్డర్ ఉంది అని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాల ప్రకారం ఆ పేదలకి మూడు నెలల క్రితమే నివేశన స్థలాలు మంజూరు చేసామని, అయినా వారు ఎక్కడికి వెళ్ళకపోవడంతో ఈరోజు వాటిని తొలగిస్తున్నట్లు చెప్పారు. అయితే తమకు ఎటువంటి స్థలాలు ఇవ్వలేదని బాధితులు వాపోతున్నారు. పోలీస్ ప్రొటెక్షన్ తో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, టౌన్ ప్లానింగ్ అధికారి, అసిస్టెంట్ టౌన్ ప్లానింగ్ అధికారి సమక్షంలో ఇళ్లను నేలకొల్చడం మొదలుపెట్టారు. బాధితులు ఇళ్ళు కూల్చే ప్రక్రియను చేసేదేమీ లేక ప్రొక్లైన్లుకు అడ్డంగా కూర్చున్న మహిళలు కూల్చివేతలను ఆపాలని అధికారులను వేడుకున్నారు అడ్డంగా కూర్చున్న మహిళను ఈడ్చేసిన పోలీసులు. దాంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. బాధితుల రోదనలతో ఆ ప్రదేశం గందరగోళంగా మారింది. అక్కడ సచివాలయ ఉద్యోగి ప్రైవేటు స్థలానికి చెందిన వ్యక్తి వద్ద నుండి డబ్బులు తీసుకుని తమ ఇల్లు ఖాళీ చేయించేందుకు చూశారు అని మున్సిపల్ అధికారులను వారు ఆరోపించారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అక్కడికి చేరుకుని బాధిత కుటుంబాలకు మద్దతుగా నిలబడి కూల్చివేతలను అడ్డుకున్నారు ఒకానొక దశలో టిడిపి శ్రేణులకు అధికారులకు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరిగింది. నెల రోజులు సమయం ఇవ్వాలని, వారు అక్కడ నుంచి వెళ్ళిన తర్వాతే ఆక్రమణ స్థలాలు పడగొట్టాలని, ఇరిగేషన్ అధికారులకు లేని ఇబ్బంది మున్సిపల్ అధికారులకు ఎందుకని ఆయన మున్సిపల్ అధికారులపై ఫైర్ అయ్యారు. ఆక్రమణదారులకు నెలరోజులు సమయం ఇచ్చి వారికి నివాస స్థలాలు ఏర్పాటు చేసి అప్పుడు తొలగించాలని రావి వెంకటేశ్వరావు అడగడంతో సమస్య సద్దుమణిగింది...





**మాస్టర్ కి టీవీ ఛానల్ డైరీ ని తిరుపతి సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ పరమేశ్వర రెడ్డి రిలీజ్ చేశారు . ఈ కార్యక్రమంలో మాస్టర్ కి టీవీ ఛానల్ కంటెంట్ ఓనర్ డాక్టర్. పరమశివన్, కే .త్యాగరాజు, జె. కోమలేశ్వరి , గాలి రవి, పి.ఎస్. చిరంజీవి, షంషేర్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.**

## హసేన్ సాహెబ్ కు 10000 ఆర్థిక సహాయం చేసిన బొల్లా రామకృష్ణ





వత్సవాయి ఫిబ్రవరి 6 ప్రజాపాలన ప్రతినిది తాళ్ళు రు గ్రామంలో పఠాన్ హసేన్ సాహెబ్ ఆరోగ్య పరిస్థితి బాగోలేదు తెలుసుకొని రాష్ట్ర తెలుగు యువత అధి కార ప్రతినిధి బొల్లా రామకృష్ణ వారి గృహానికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయంగా 10,000 రూపా యలను అందించారు .

## అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం అందజేసిన ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు



ప్రజా పాలన ప్రతినిధి ఫిబ్రవరి 6గోకవరం మండలంలోని తంటికొండ గ్రామంలో తంటికొండ గ్రామానికి చెంది ఆకుమూరి వెంకటేశులు, ఆకుమూరి పండులకు చెందిన తాటాకు ఇల్లు గత రాత్రి ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యింది. ఇల్లు పూర్తిగా దగ్ధం అయిన కారణంగా రెండు కుటుంబాలు కట్టుబాటులతో మిగిలారు. విషయం తెలుసుకున్న గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు సోమవారం ఉదయం బాధితులు ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి,మూడు బస్తాలు బియ్యం, నిత్యవసర సరుకులు, 3వేలు రూపాయలు నగదు ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సుంకర వీరబాబు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రావాల్సిన రాయితీలను రావడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బదిరెడ్డి సత్యనారాయణమ్మ అప్పన్న దొర, వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి రాంబాబు, గోకవరం తహశీల్దార్ ఏ శ్రీనివాస్, ఆర్ ఐ శ్రీరాములు, పంచాయతి సెక్రటరీ గన్నిరాజు, తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక - స్పందన కార్యక్రమం

**పల్నాడు జిల్లా అదనపు ఎస్పి బిందు మాధవ్**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) జి. బిందుమాధవ్ ఐపీఎస్ . నేటి కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించి ప్రజల నుండి అందిన ఫిర్యాదులను పోలీస్ అధికారులు పరిష్కరించే విధంగా డిఎస్పీలు చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ ఆదేశించడం జరిగినది. ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి,నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించడం జరిగినది. తమ సమస్యలను అధికారులకు విన్నవించేందుకు వచ్చిన వృద్ధులకు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది చేయూత అందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు విజయ భాస్కర్ రావు ,జయరాం ప్రసాద్ ,రవిచంద్ర లు,ఆదినారాయణ ,సీఐ సుభాషిణి ,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సినిమాస్కోప్

## ఏజెంట్ అఖిల్ మాస్ హీరోగా ప్రమోట్ అవుతాడా..?



అక్కినేని హీరో అఖిల్ లీడ్ రోల్ లో సురేందర్ రెడ్డి డైరెక్షన్ లో వస్తున్న సినిమా ఏజెంట్. ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో అనీల్ సుంకర ఈ మూవీ నిర్మిస్తున్నారు. సాక్షి వైద్య హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు హిప్ హాప్ తమిజా మ్యూజిక్ అందిస్తున్నారు. అసలైతే సంక్రాంతికి రిలీజ్ కావాల్సిన ఈ సినిమా వాయిదా పడింది. ఫైనల్ గా ఏప్రిల్ 28న రిలీజ్ ఫిక్స్ చేశారు చిత్ర యూనిట్. ఈ సినిమా నుంచి రీసెంట్ గా వచ్చిన ఒక టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. అఖిల్ పూర్తిస్థాయి మాస్ హీరోగా మారేందుకు ఏజెంట్ ఉపయోగపడుతుందని చెప్పొచ్చు. అఖిల్ మొదటి సినిమా అఖిల్ తోనే మాస్ ఇమేజ్ తెచ్చుకోవాలని చూశాడు. కానీ అది వర్క్ అవుట్ కాలేదు. ఇక అందుకే లవర్ బోయ్ గా మిగతా 3 సినిమాలు చేశాడు. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ సినిమాతో మొదటి కమర్షియల్ హిట్ అందుకున్న అఖిల్ తన నెక్స్ట్ సినిమా ఏజెంట్ తో స్టార్ ఇమేజ్ పై గురి పెట్టాడు. అందుకే మాస్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మాస్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి ఈ సినిమాను చాలా ఫోకస్ గా తెరకెక్కించినట్లు తెలుస్తుంది. అయితే సినిమా షూటింగ్ లేట్ అవడం వల్ల కొద్దిగా నెగిటివ్ టాక్ వచ్చింది. అయితే చిత్ర యూనిట్ ఏజెంట్ సినిమాను ప్రేక్షకులు మర్చిపోతున్నారు అనుకునే టైం లో ఏదో ఒక టీజర్ తోనో పోస్టర్ తోనో సర్ ప్రైజ్ చేస్తున్నారు. అఖిల్ ఈ సినిమాలో దాదాపు ఫుల్ లెంగ్త్ మాస్ రోల్ లో కనిపిస్తాడని తెలుస్తుంది. ఏజెంట్ కేవలం తెలుగు మాత్రమే కాదు పాన్ ఇండియా రిలీజ్ అవుతుంది. అనుకున్న విధంగా క్లిక్ అయితే మాత్రం అఖిల్ పంట పడినట్టే లెక్క. అఖిల్ ఏజెంట్ నుంచి ఇప్పటివరకు బయటకు వచ్చిన ప్రచార చిత్రాలు అన్నీ సూపర్ గా ఉన్నాయి. స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్ తో అఖిల్ తన సినిమాతో పెద్ద టార్గెట్ పెట్టుకున్నాడు. అక్కినేని హీరోలంతా కూడా క్లాస్ ఇమేజ్ తో కెరీర్ నెట్టుకొస్తున్నారు. అఖిల్ మాత్రం మాస్ ఇమేజ్ కోసం ట్రై చేస్తున్నాడు. ఏజెంట్ వర్క్ అవుట్ అయితే మాత్రం అఖిల్ నెక్స్ట్ లెవెల్ కి వెళ్లినట్టే లెక్క. అక్కడ ఉంది సురేందర్ రెడ్డి కాబట్టి సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. సైరా నరసింహా రెడ్డి తర్వాత సురేందర్ రెడ్డి మరోసారి ఏజెంట్ తో తన సత్తా ప్రూవ్ చేసుకోవాలని చూస్తున్నాడు.

## సెన్సార్ కంప్లీట్ చేసుకున్న కళ్యాణ్ రామ్ "అమిగోస్".!




నందమూరి వారి టాలెంటెడ్ హీరో కళ్యాణ్ రామ్ హీరోగా ఆషిక రంగనాథ్ హీరోయిన్ గా దర్శకుడు రాజేంద్ర రెడ్డి తెరకెక్కించిన ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రం "అమిగోస్". ఈ వారం థియేటర్స్ లో రిలీజ్ కి రానున్న ఈ చిత్రంపై సాలిడ్ బజ్ నెలకొంది. మరి నిన్ననే చిత్ర యూనిట్ గ్రాండ్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా యంగ్ టైగర్ ఎన్టీఆర్ మాసివ్ ప్రెజెన్స్ తో ముగిసింది. అయితే ఈ చిత్రం ఇప్పుడు సెన్సార్ కూడా కంప్లీట్ చేసుకున్నట్టు తెలుస్తుంది. మరి ఈ చిత్రానికి అయితే సెన్సార్ యూనిట్ యూ/ఏ సర్టిఫికెట్ ని ఇచ్చినట్టుగా తెలుస్తుంది. దీనితో ఈ సినిమా అన్ని పనులు కంప్లీట్ చేసేసుకుందని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి అయితే జిబ్రాన్ సంగీతం అందించగా కళ్యాణ్ రామ్ ఈ సినిమా మూడు ట్రిపుల్ రోల్స్ ని చేసాడు అలాగే మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించిన ఈ చిత్రం ఫిబ్రవరి 10న గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు.

## అల్లు అర్జున్ కి స్పెషల్ గిఫ్ట్ ఇచ్చిన అల్లు అయాన్



టాలీవుడ్ స్టార్ హీరో, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో బ్లాక్ బస్టర్ పుష్ప చిత్రానికి సీక్వెల్ గా రూపొందుతున్న బిగ్గీ షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. ఈ చిత్రంలో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తోంది. తాజా సమాచారం ఏమిటంటే, స్టార్ నటుడి కుమారుడు అల్లు అయాన్ పుష్ప నటుడికి లారీ బొమ్మను బహుమతిగా ఇచ్చి దానిపై పుష్ప అని రాశాడు. ఈ బొమ్మ చిత్రాన్ని అల్లు అర్జున్ ఆన్‌లైన్‌లో పంచుకున్నారు. "నా స్వీటెస్ట్ సోల్ అయాన్ చిన్ని బాబు నుండి అందమైన బహుమతి" అని క్యాప్షన్ ఇచ్చాడు. హైదరాబాద్‌లోని ఆర్ఎఫ్‌సిలో జరగబోయే షెడ్యూల్‌లో అల్లు అర్జున్ పుష్ప 2 సెట్స్‌లో జాయిన్ అవుతాడు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తోంది. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

## టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ తో వర్క్ చేయనున్న యంగ్ టైగర్ ఎన్టీఆర్ ?



టాలీవుడ్ స్టార్ హీరో యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇటీవల దర్శకధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి తెరకెక్కించిన భారీ ఈమూవీ ఆర్ఆర్ఆర్ భారీ సక్సెస్ తో గ్లోబల్ గా నటుడిగా ఎంతో గొప్ప పేరు సంపాదించారు. దాని అనంతరం అతి త్వరలో కొరటాల శివ దర్శకత్వంలో తన కెరీర్ 30వ సినిమా చేయనున్నారు ఎన్టీఆర్. భారీ స్థాయిలో పాన్ ఇండియా రేంజ్ లో రూపొందనున్న ఈ మూవీ అతి త్వరలో పట్టాలెక్కనుంది. అయితే ఎన్టీఆర్ కి సంబంధించి ప్రస్తుతం ఒక ఇంట్రస్టింగ్ న్యూస్ టాలీవుడ్ లో బజ్ గా మారింది. ఇటీవల ధనుష్ తో అసురన్ వంటి భారీ యక్షన్ మూవీ తెరకెక్కించి సూపర్ డూపర్ హిట్ కొట్టిన వెట్రి మారన్, ప్రస్తుతం విజయ్ సేతుపతి, గౌతమ్ మీనన్ లతో విడుతలై అనే సినిమాతో పాటు సూర్య తో వాడివాసల్ మూవీ కూడా తెరకెక్కిస్తున్నారు. కాగా వాటి అనంతరం టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో ఆయన ఒక మూవీ చేయాన్నారని అంటున్నారు. మరొక ఇంట్రస్టింగ్ విషయం ఏమిటంటే, ఎన్టీఆర్ వెట్రి మారన్ ల మూవీ రెండు భాగాలుగా తెరకెక్కనుండగా మొదటి భాగంలో ఎన్టీఆర్, అలానే రెండవ భాగంలో ధనుష్ హీరోలుగా నటిస్తారట. ప్రస్తుతం ఆ మూవీకి సంబంధించి కథా చర్చలు జరుగుతున్నాయని, అలానే త్వరలోనే ఈ మూవీ పై అఫీషియల్ గా అనౌన్స్ మెంట్ కూడా రానుందని తెలుస్తోంది.

## బాలయ్య సినిమా తర్వాత కాజల్ కెరీర్ ఎలా ఉండబోతుందో..!



టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ దశాబ్ద కాలంకు పైగా స్టార్ హీరోయిన్ గా వెలుగు వెలిగింది. కెరీర్ కాస్త డల్ అయిన సమయంలో కాజల్ అగర్వాల్ పెళ్లి చేసుకుని తల్లి కూడా అయ్యింది. సౌత్ హీరోయిన్స్ పెళ్లి అయ్యి తల్లిగా మారిన తర్వాత ఆఫర్లు రావడం చాలా తక్కువగా జరుగుతుంది. బాలీవుడ్ లో మాదిరిగా అమ్మలకు హీరోయిన్ పాత్రలు ఇవ్వడం చాలా తక్కువ. కాజల్ అగర్వాల్ తల్లి అయిన తర్వాత బాలకృష్ణ సినిమా తో రీ ఎంట్రీ ఇవ్వబోతుంది. అనీల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో బాలయ్య కు జోడీగా కాజల్ అగర్వాల్ కన్ఫర్మ్ అయ్యిందని విశ్వసనీయంగా సమాచారం అందుతోంది. అధికారిక ప్రకటన అతి త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయి. బాలకృష్ణ గత చిత్రాలను పరిశీలిస్తే హీరోయిన్స్ పాత్రలకు ఎక్కువ ప్రాముఖ్యత ఉండటం లేదు. అఖండ అంత భారీ విజయాన్ని సొంతం చేసుకున్నా కూడా ప్రగ్యా జైస్వాల్ యొక్క కెరీర్ కి పెద్దగా ప్లస్ అయ్యిందే లేదు. ఇక వీర సింహారెడ్డి సినిమాతో శృతి హాసన్ కు మంచి హైప్ వచ్చింది కూడా లేదు.. కనుక బాలయ్య సినిమాలో నటించిన తర్వాత కాజల్ అగర్వాల్ పరిస్థితి ఏంటీ అనేది ఇప్పుడు చర్చనీయాంశం అయ్యింది. కాజల్ అగర్వాల్ గతంలో మాదిరిగా తన అందాల ఆరబోత ఫొటో షూట్స్ తో మళ్లీ సోషల్ మీడియాలో హడావుడి చేస్తోంది. కాజల్ అందం పెళ్లికి ముందు కంటే ఏమాత్రం తగ్గలేదు. ఇప్పుడు ఇంకాస్త కొత్తగా అందంగా కనిపిస్తుందని అభిమానులు అంటున్నారు. కనుక బాలయ్య సినిమా లో మినిమం రోల్ లభించినా కూడా ముందు ముందు మరిన్ని సినిమాల్లో ఈ అమ్మడికి ఆఫర్లు దక్కే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బాలయ్య సినిమా ఫలితం పై కాజల్ భవిష్యత్తు కెరీర్ ఆధారపడి ఉందని కూడా కొందరు అంటున్నారు.

## సంక్రాంతి విన్నర్స్.. గత ఐదేళ్ళ ట్రాక్ ఇది!



సంక్రాంతి పండుగ అంటే తెలుగు వారికే కాదు సినీ పరిశ్రమకు కూడా ఇదొక పెద్ద పండగ. ఏడాది ఆరంభంలో వచ్చే ఈ పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని థియేటర్లలో సినిమాల జాతర మామూలుగా ఉండదు. పెద్ద పెద్ద స్టార్స్ తమ సినిమాలను ఈ పండగకే ప్లాన్ చేసుకుంటారు. నిర్మాతలు కూడా ఈ పండగక్కి బాగా మ్నొగ్గు చూపుతారు. అలా 2023 సంక్రాంతిలోనూ భారీ చిత్రాలు విడుదల అయ్యాయి. బాలకృష్ణ వీర సింహా రెడ్డి చిరంజీవి వాల్తేరు వీరయ్య బరిలో నిలిచాయి. తమిళం నుంచి వారిసు తునివు రిలీజ్ చేశారు. అసలే ప్రేక్షకులకి పండగ వచ్చే వరకు ఏఏ సినిమాలు వస్తాయనే అసక్తి.. పండగ ముగిశాక ఏ చిత్రాలు ఎంత మొత్తంలో సాధించాయి అని కనుక్కోవడంలో ఆసక్తి. అయితే ఇప్పుడు సంక్రాంతి జాతర ముగియడంతో ప్రేక్షకుల దృష్టి ఇప్పుడు ఈ పండగ బరిలో ఎవరు గెలిచారు అనే విషయమై పడింది. ఇక ఈ విషయానికొస్తే.. ఈ సంక్రాంతి లో చిరంజీవి వాల్తేరు వీరయ్య బాలకృష్ణ వీర సింహారెడ్డి రెండు విజేతగా నిలిచాయి. కలెక్షన్స్ పరంగా చూసుకుంటే వాల్తేరు ప్రపంచవ్యాప్తంగా రూ. 200 కోట్లకు పైగా వసూలు చేయగా వీరసింహారెడ్డి రూ. 120 కోట్లకు పైగా కలెక్ట్ చేసింది. అంటే చిరునే బాలయ్యపై పై చేయి సాధించినట్లు అయింది. మరి గత ఐదేళ్లుగా చూసుకుంటే ఈ సంక్రాంతి బరిలో ఏఏ చిత్రాలు పోటీకీ దిగాయి? అత్యధిక వసూళ్ళతో విన్నర్స్ గా నిలిచిన మూవీస్ ఏంటి? ఆ వివరాలు కూడా తెలుసుకుందాం2019 సంక్రాంతికి రామ్ చరణ్ వినయ విధేయ రామ బాలయ్య ఎన్టీఆర్ కథానాయకుడు వెంకీ–వరుణ్ ల మల్టీస్టారర్ ఎఫ్ 2 విడుదలయ్యాయి. అనూహ్యంగా ఎఫ్2 విజయం సాధించింది. 2020లో అల వైకుంఠపురంలో సరిలేరు నీకెవ్వరు ఎంత మంచివాడవురా రిలీజ్ అయ్యాయి. కళ్యాణ్ రామ్ ఎంత మంచివాడవురా ఫ్లాప్ కాగా... మహేష్ అల్లు అర్జున్ చిత్రాలు రెండూ బ్లాక్ బస్టర్స్ గా నిలిచాయి. ఎక్కువ వసూళ్లతో అల్లు అర్జున్ సంక్రాంతి విన్నర్ గా నిలిచాడు. 2021లో రవితేజ క్రాక్ సంక్రాంతి విన్నర్ గా నిలిచింది. ఆ ఏడాది రామ్ పోతినేని రెడ్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ అల్లుడు అదుర్స్ తో పాటు సైకిల్ మెయిల్ అనే రెండు చిన్న చిత్రాలు విడుదలయ్యాయి. రెడ్ యావరేజ్ టాక్ తెచ్చుకాగా.. అల్లుడు అదుర్స్ ఫ్లాప్ అయ్యింది. కరోనా ఆంక్షల నేపథ్యంలో 2022లో బంగార్రాజు హీరో రౌడీ బాయ్స్ సూపర్ మచ్చి చిత్రాలు విడుదలయ్యాయి. చిన్న చిత్రాల మధ్య రిలీజ్ అయిన బంగార్రాజు సంక్రాంతి విన్నర్ అయ్యింది. ఇక ఈ ఏడాది సంక్రాంతి బరిలో వీరసింహారెడ్డి వాల్తేరు వీరయ్య కళ్యాణం కమనీయం చిత్రాలు దిగాయి. వాల్తేరు వీరయ్య వీర సింహారెడ్డి రెండు విజేతగా నిలిచాయి.



## అంతకంతకు ఆసక్తి పెంచుతున్న "జైలర్".!

కోలీవుడ్ సూపర్ స్టార్ తలైవర్ రజినికాంత్ హీరోగా లేటెస్ట్ గా అనౌన్స్ అయ్యిన చిత్రం "జైలర్" పై భారీ హైప్ ఉన్న సంగతి తెలిసిందే. దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఇప్పుడు దాదాపు షూటింగ్ దగ్గరకు కంప్లీట్ కావస్తుండడంతో సినిమా నుంచి ఇప్పుడు ఒకో అప్డేట్ మరింత ఆసక్తి రేపుతోంది. అయితే ఈ సినిమాలో ఉన్న క్యాస్టింగ్ వారి నుంచి రిలీజ్ చేస్తున్న లుక్స్ గాని ఆడియెన్స్ లో ఆసక్తి రేపుతున్నాయి. మాములుగా రజిని లాంటి సాలిడ్ కటౌట్ ఉన్నప్పుడు ఇతర ఏ స్టార్ అయినా తన సినిమాలో అవసరం లేదు. కానీ ఇపుడు ఈ సినిమాలో మరింత మంది కీలక స్టార్ నటులు ఈ సినిమాకి లాక్ అవ్వడం అనేది ఇప్పుడు అదనపు ఆకర్షణగా మారింది. లేటెస్ట్ గా బాలీవుడ్ నటుడు జాకీ ష్రాఫ్ పోస్టర్, ఆ మధ్య తమన్నా సునీల్, శివన్న, మోహన్ లాల్ ఇలా అనేకమంది స్టార్స్ కలయికలో ఈ సినిమా తెరకెక్కుతుంది. దీనితో పాన్ ఇండియా లెవెల్లో ఈ చిత్రం సాలిడ్ హైప్ నెలకొంటుంది అని చెప్పాలి.

SNEHA MACS Ltd.
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
PAY BACK TO SOCIETY — SNEHA CLUB
SNEHA MACS Estd.. 2008
"బహుజనుల ఆర్థిక అభివృద్ధే దేశాభివృద్ధికి కొలమానం"
మహాత్మ పూలే మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల పుట్టినరోజు సందర్భంగా
డిపాజిట్స్ మీద వడ్డీ రేట్లు
12 % నుంచి 13 % పెంచడం జరిగింది.
సేవింగ్స్ రూ. 1000/-ల నుండి ఎంతైనా దాచుకోవచ్చు.
ఈ ఆఫర్
01-02-23 నుంచి 30-04-23 వరకు మాత్రమే.
DR. K. శివ భాగ్యరావు బహుజన్
ఛైర్మన్, స్నేహ మ్యాక్స్
Hyd - 91549 58314
Vizag - 95816 16209,
GUNTUR - 863 9287100

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com